# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 92, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం -17 - జూన్ - 2025


## ఇరాన్ శాస్త్రవేత్తలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు.. 12 మంది అధికారులు మృతి



ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర యుద్ధం నడుస్తుంది.

ఇరు దేశాలు వైమానిక దాడుల కు పాల్పడుతున్న సంగతి తెలిసిందే.

ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర యుద్ధం నడుస్తుంది. ఇరు దేశాలు వైమానిక దాడుల కు పాల్పడుతున్న సంగతి తెలిసిందే. జూన్ 13న ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ , మోసాద్ "ఆపరేషన్ రైజింగ్ లయన్" పేరుతో ఇరాన్‌లోని అణు సౌకర్యాలు, సైనిక స్థావరాలు, మిగతా 2లో

## అమెరికాలో చట్టసభ్యులపై కాల్పులు

మిన్నెసోటా చట్ట సభ్యురాలు,ఎ ఆమె భర్త దుర్మరణం

సెనేటర్ దంపతులపైనా దుండగుని కాల్పులు

పోలీసు వేషంలో ఘాతుకం, కార్లో నేతల చిట్టా



బ్లెయిన్/బ్రూక్లిన్: అమెరికాలో ఘోరం జరిగింది. ఇద్దరు మిన్నెసోటా రాష్ట్ర చట్టసభల సభ్యులపై ఓ ఆగంతకుడు కాల్పులకు తెగబడ్డాడు. డెమొక్రటిక్ పార్టీకి మిగతా 2లో

## ఇది నాపై చేసిన దాడి మాత్రమే కాదు



⌘బీఆర్ఎస్ హాయంలో బీజేపీ నేతలు దర్మపురి అరవింద్‌తో సహా దాదాపు 200 మంది ఫోన్ నెంబర్లు ట్యాప్ చేసినట్లు ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.

⌘ఈ వార్తలపై బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఎక్స్ వేదికగా స్పందించారు.

⌘నిద్రలేచిన వెంటనే నన్ను తీవ్రంగా కలవరపెట్టే కొన్ని భయానక విషయాలు బయటపడ్డాయని తెలిపారు.

2లో

## 'నిద్రలో కనేది కల.. నిద్రపోతున్న సమాజాన్ని మేల్కొలిపేది కళ'

### ప్రభుత్వం కఠినంగా కనిపిస్తుంది కానీ.. మిమ్మల్ని అభినందిస్తుంది

### విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు.. ఎన్‌జీవోలతో సీఎం సమక్షంలో కీలక ఒప్పందాలు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర విద్యాశాఖ ఒప్పందం కుదుర్చుకుంది.

సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రముఖ ఎన్‌జీవో సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ అవగాహన ఒప్పందం చేసుకుంది.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన టెక్ సదుపాయాలను ప్రభుత్వం అందించనున్నది.



హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర విద్యాశాఖ ఒప్పందం కుదుర్చుకుంది.సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రముఖ ఎన్‌జీవో సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ అవగాహన ఒప్పందం చేసుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన టెక్ సదుపాయాలను ప్రభుత్వం అందించనున్నది. ఇందుకు నందన్ నీలేకణి నేతృత్వంలోని మిగతా 2లో

## పిలువగానే చిరంజీవి వస్తారు!

## ఈటలకు ఆ నిబంధన వర్తించదు

మాకు ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్.. అని కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం మీడియాతో చిట్ చాట్‌లో మాట్లాడారు ఎవడో పనికి రాని వాడు బీజేపీ, కాంగ్రెస్ ఒకటే అంటే సమాధానం చెప్పాలా? అని మండిపడ్డారు.



హైదరాబాద్:మాకు ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్.. అని కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి అన్నారు.ఈ మేరకు ఆయన ఆదివారం మీడియాతో చిట్ చాట్‌లో మాట్లాడారు. ఎవడో పనికి రాని వాడు బీజేపీ, కాంగ్రెస్ ఒకటే అంటే సమాధానం చెప్పాలా? అని మండిపడ్డారు. కుటుంబ , అవినీతి రాజకీయాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాడుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. స్థానిక ఇష్యూల ఎజెండా గానే ఎన్నికలకి వెళ్తామని చెప్పారు. మిగతా 2లో



## మోడీ హయాంలోనే దేశం సురక్షితం

● ప్రధాని మోడీ హయాంలోనే దేశం సురక్షితంగా మారిందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు.

● భారత్‌లో రక్తం చిందించడానికి తాము అనుమతించబోమని, అలా చసిన వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.

ప్రధాని మోడీ హయాంలోనే దేశం సురక్షితంగా మారిందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. భారత్‌లో రక్తం చిందించడానికి తాము అనుమతించబోమని, అలా చసిన వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న అమిత్ షా లక్నోలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ తో మిగతా 2లో

## తల్లికి వందనం సూపర్ సక్సెస్.. జగన్ కడుపుమంట మూడింతలు పెరిగింది

### జగన్.. మీ కడుపుమంట చూస్తే జాలేస్తోంది

తల్లికి వందనం సూపర్ సక్సెస్ అవ్వటంతో తల్లుల కళ్లలో ఆనందం చూసి జగన్ రెడ్డి కడుపు మంట మూడింతలు పెరిగిందని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు.

మరోసారి తన విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారని మండిపడ్డారు.



అమరావతి: తల్లికి వందనం సూపర్ సక్సెస్ అవ్వటంతో తల్లుల కళ్లలో ఆనందం చూసి జగన్ రెడ్డి కడుపు మంట మూడింతలు మిగతా 2లో

## సుపరిపాలన అంటే ఇదేనా పవన్'

### రూ.1.60లక్షల కోట్లు అప్పులు చేయడం సుపరిపాలన?

ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై మాజీ మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఎన్డీయే కూటమి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆమె పేర్కొన్నారు.



ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై మాజీ మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే కూటమి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మిగతా 2లో



## నన్ను వేధించాలని చూస్తున్నారు

⌘తనను అరెస్ట్ చేయించడమే మంత్రి కొల్లు రవీంద్ర లక్ష్యం అని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.

⌘మోకా భాస్కర రావు మర్డర్ కేసులో కొల్లు రవీంద్ర అరెస్ట్ కావడంతో తనపై కక్ష కట్టారని విమర్శించారు. మిగతా 2లో

## 'ఆ ఘటనపై లోతుగా విచారణ చేయాలి'

### కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం

### కూర్మలో ఆధ్యాత్మిక కేంద్రానికి నిప్పు, భారీ ఆస్తి నష్టం

దుండగుల పనేనని నిర్వాహకుల ఆరోపణ, దర్యాప్తు ముమ్మరం

ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి

లోతైన విచారణ జరపాలని పోలీసులకు ఆదేశం

కూర్మ గ్రామ పునరుద్ధరణకు పూర్తి సహాయంపై భరోసా

శ్రీకాకుళం జిల్లాలో ఆధ్యాత్మిక మందిరంలో అగ్ని ప్రమాదం పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు.



వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులకు సూచించారు.శ్రీకాకుళం జిల్లా హిరమండలం మండల పరిధిలోని కూర్మ గ్రామంలో ప్రశాంతతకు భంగం వాటిల్లింది.

అమరావతి: శ్రీకాకుళం జిల్లాలో ఆధ్యాత్మిక మందిరంలో అగ్ని ప్రమాదం పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. మిగతా 2లో

## లోకేశ్ సవాల్‌ను ఎదుర్కొనే ధైర్యం వైకాపాలో ఎవరికీ లేదు



● 'అమ్మఒడిని ఒకసారి ఎగ్గొట్టారు'

● ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై వైసీపీ చేస్తోన్న విమర్శలను టీడీపీ నేత పట్టాభి రామ్ తిప్పికొట్టారు.

ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై వైసీపీ చేస్తోన్న విమర్శలను టీడీపీ నేత పట్టాభి రామ్ తిప్పికొట్టారు. మిగతా 2లో

## ఇరాన్ శాస్త్రవేత్తలే లక్ష్యంగా

# ఇజ్రాయెల్ దాడులు.. 12 మంది అధికారులు మృతి

ఉన్నతాధికారుల నివాసాలపై దాడులు చేశాయి.ఈ దాడులు ఇరాన్ యొక్క అణు కార్యక్రమాన్ని అడ్డుకోవడం, దాని సైనిక సామర్థ్యాన్ని బలహీనపరచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. నటాంజ్, ఫోర్డో, ఇస్ఫహాన్ వంటి అణు సౌకర్యాలతో పాటు టెహ్రాన్, షిరాజ్, తాబ్రిజ్ వంటి నగరాల్లోని లక్ష్యాలపై 200కు పైగా ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు 330కు పైగా మందుగుండు సామగ్రిని ఉపయోగించాయి. ఇజ్రాయెల్ దాడుల్లో.. ఇరాన్ ఉన్నత సైనిక నాయకులు, అణు శాస్త్రవేత్తలు మృతి చెందారు.మొత్తం 12 మంది కీలక వ్యక్తులు మృతి చెందినట్లు వార్తలు వస్తుండగా.. అందులో కానీ కనీసం తొమ్మిది మంది అణు శాస్త్రవేత్తలు, ఉన్నత సైనిక అధికారులు మృతి చెందినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. మృతి చెందిన వారిలో ఇరాన్ సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్, దేశంలో అత్యున్నత సైనిక అధికారి అయిన మొహమ్మద్ బాఘేరి, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమాండర్-ఇన్-చీఫ్ హొస్సేన్ సలామీ, ఇరాన్ అటామిక్ ఎనర్జీ ఆర్గనైజేషన్ మాజీ అధిపతి, అణు శాస్త్రవేత్త ఫరీదౌన్ అబ్బాసీ, ఇస్లామిక్ ఆజాద్ యూనివర్సిటీ అధ్యక్షుడు, సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త మొహమ్మద్ మెహదీ తెహ్రాంచీ, షాహిద్ బెహెష్టీ యూనివర్సిటీకి చెందిన అణు శాస్త్రవేత్తలు అయిన అబ్దుల్‌హమీద్ మినౌచెహర్, అహ్మద్ రెజా జోల్ఫాఘరీ, అమీర్‌హొస్సేన్ ఫెఖీ, ఏరోస్పేస్ ఫోర్స్ కమాండర్ అమీర్ అలీ హాజీజాదే, %×=+జ% ఖతమ్ అల్-అన్బియా హెడ్‌క్వార్టర్స్ అధిపతి ఘోలామలీ రషీద్, ఇరాన్ సుప్రీం లీడర్‌కు సీనియర్ సలహాదారు అలీ షామ్‌ఖానీ లు మృతి చెందినట్లు సమాచారం అందుతుంది.

# అమెరికాలో చట్టసభ్యులపై కాల్పులు

చెందిన రాష్ట్ర ప్రతినిధుల సభ సభ్యురాలు, మాజీ స్పీకర్ మెలిసా హార్ట్‌మన్, ఆమె భర్త మార్క్ కాల్పులకు బలి కాగా రాష్ట్ర సెనేట్ సభ్యుడు, డెమొక్రటిక్ ఫార్మర్-లేబర్(డీఎఫ్ఎల్) పార్టీ నేత జాన్ హాఫ్‌మన్ దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. మిన్నెసోటా రాష్ట్రంలోని బ్రూక్లిన్ పార్క్, ఛాంప్లిన్ పట్టణాల్లో ఈ దారుణాలు జరిగాయి. దుండగుడు పోలీస్ స్క్వాడ్ తరహా ఎస్‌యూవీ వాహనంలో పోలీసు యూనిఫాంలో ఘాతుకాలకు పాల్పడ్డాడు. ముందుగా శుక్రవారం తెల్లవారుజాము 2 గంటల ప్రాంతంలో ఛాంప్లిన్ పట్టణంలోని సెనేటర్ జాన్ ఇంటికి వెళ్లాడు. పోలీసు వాహనం, పోలీస్ అధికారి యూనిఫాం చూసి జాన్ తలుపు తీశారు. వెంటనే దుండగుడు లోనికి చొరబడ్డాడు. జాన్ దంపతులపై పలుమార్లు కాల్పులు జరిపి వచ్చిన కార్లోనే పారిపోయాడు. రక్తమోడుతున్న జాన్ దంపతులను పోలీసులు వెంటనే ఆస్పత్రిలో చేర్చారు. పలు సర్జరీల తర్వాత కాస్త కోలుకున్నా వారి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. అనంతరం తెల్లవారుజామున 3.35 గంటలకు దుండగుడు బ్రూక్లిన్ పార్క్ పట్టణంలో హార్ట్‌మన్ ఇంటికెళ్లాడు. అతన్ని పోలీసుగా భ్రమించి లోపలికి రానిచ్చిన హార్ట్‌మన్ దంపతులపై కాల్పులు జరిపాడు. దాంతో వాళ్లు అక్కడిక్కడే మరణించారు. అదే సమయానికి సాధారణ తనిఖీల్లో భాగంగా పోలీసులు హార్ట్‌మన్ ఇంటివైపు వచ్చారు. ఇంట్లోంచి బయటికొస్తున్న దుండగుడు వారిపై కాల్పులకు దిగాడు. తర్వాత ఇంటి వెనుక తలుపు గుండా పారిపోయాడు. ఇంటి ముందు నిలిపి ఉంచిన అతని కార్లో పలువురు చట్టసభస భ్యుల పేర్లతో కూడిన చీటీ పోలీసులకు దొరికింది. అబార్షన్ చేసే వైద్యులు, వాటిని సమ ర్థించే లాయర్లు, పలు రాష్ట్రాల చట్టసభల సభ్యులు... ఇలా 70 మంది పేర్లు అందులో ఉన్నాయి. తూటాలున్న బ్యాగు కూడా దొరికింది. దుండగున్ని ప్రిటోరియన్ గార్డ్ సెక్యూరిటీ సంస్థలో సెక్యూరిటీ పెట్రోల్స్ విభాగం డైరెక్టర్ వాన్స్ బోల్టర్ (57)గా అనుమానిస్తున్నారు. అతనికోసం వేట మొదలెట్టారు. ఇవి రాజకీయ ప్రేరేపిత హత్యలేనని మిన్నెసోటా గవర్నర్ టిమ్ వాల్జ్ ఆరోపించారు. దుండగున్ని వెంటనే పట్టుకుంటామని చెప్పారు.

# ఇది నాపై చేసిన దాడి మాత్రమే కాదు

బీఆర్ఎస్ హాయంలో బీజేపీ నేతలు ధర్మపురి అరవింద్‌తో సహా దాదాపు 200 మంది ఫోన్ నెంబర్లు ట్యాప్ చేసినట్లు ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.ఈ వార్తలపై బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఎక్స్ వేదికగా స్పందించారు. నిద్రలేచిన వెంటనే నన్ను తీవ్రంగా కలవరపెట్టే కొన్ని భయానక విషయాలు బయటపడ్డాయని తెలిపారు. ఈ అక్రమ ఫోన్ ట్యాపింగ్ ఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా వెంటనే పూర్తి స్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ని కోరారు. సీఎం రేవంత్ రెడ్డికి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంతో సంబంధం ఉన్నందునా.. తెలంగాణ ప్రభుత్వం నేరస్థులపై చర్యలు తీసుకునే అవకాశం చాలా తక్కువ ఉండొచ్చని ఆరోపించారు. ఒక లోక్‌సభ సభ్యుడిగా నాకు ప్రజలు బాధ్యతనిచ్చారని, కానీ నా ఫోన్ కాల్స్, బెడ్‌రూమ్స్, బాత్రూంలను అక్రమంగా నిఘాలో పెట్టడానికి కాదన్నారు.ఇది కేవలం రాజకీయ కక్ష కాదని, ఇది నేరపూరిత వేధింపులు అని పేర్కొన్నారు. 2019 నుండి నన్ను శారీరకంగా దాడి చేసి, నిరంతరం వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ మొత్తం కుట్రకు మాజీ కేసీఆర్ కుటుంబమే మూలం, వారు రాష్ట్ర యంత్రాంగాన్ని వ్యక్తిగత నిఘా సాధనంగా ఉపయోగించారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ట్యాపింగ్ కేసుపై లోక్‌సభ స్పీకర్, కేంద్ర హోమ్ మంత్రికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఇది నా పై చేసిన దాడి మాత్రమే కాదు.. ఇది ప్రజాస్వామ్యం, ప్రజాప్రతినిధుల గౌరవంపై దాడి అని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారించాలని, దీనికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం మంత్రికి లేఖ రాయనున్నట్లు ట్వీట్ చేశారు.

# మోడీ హయాంలోనే దేశం సురక్షితం

భారత్ ప్రపంచ వ్యాప్తంగా సందేశాన్ని పంపిందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ప్రతి రోజూ ఉగ్రదాడులు జరిగేవని తెలిపారు. ఎనాడూ వాటికి ప్రతిస్పందించలేదని విమర్శించారు. కానీ మోడీ పాలనలో మూడు సార్లు దాడులు చేశామని గుర్తు చేశారు. 'మెట్రో నెట్‌వర్క్‌ల ద్వారా పేదరికాన్ని తగ్గించడం, అంతరిక్ష సాంకేతికత, విద్య, విమానయానం, యువతకు అవకాశాలు, కంప్యూటర్ ఆధారిత నైపుణ్యం, పట్టణీకరణలో దేశం ఎంతో పురోగతి సాధించింది' అని కొనియాడారు.ప్రధాని మోడీ నేతృత్వంలో దేశంలో అంతర్గత భద్రత కూడా మెరుగుపడిందన్నారు. గతంలో 11 జిల్లాలు మావోయిజం బారిన పడగా, నేడు వామపక్ష తీవ్రవాదం మూడు జిల్లాల్లో మాత్రమే ఉందని తెలిపారు. 2026 మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తామని స్పష్టం చేశారు. అంతేగాక 2027 నాటికి దేశం మూడో ఆర్థిక వ్యవస్థగానూ అంతరిస్తుందని తెలిపారు. గత 11 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారని గుర్తు చేశారు.

# నన్ను వేధించాలని చూస్తున్నారు

తనను అరెస్ట్ చేయించడమే మంత్రి కొల్లు రవీంద్ర లక్ష్యం అని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. మోకా భాస్కర రావు మర్డర్ కేసులో కొల్లు రవీంద్ర అరెస్ట్ కావడంతో తనపై కక్ష కట్టారని విమర్శించారు.నకిలీ పట్టాల కేసులో తనను అరెస్టేయాలని చూస్తున్నారని చెప్పారు. ఎన్నికల ముందే తాను నఖిల పట్టాలు పంచుతున్నానని ప్రచారం చేశారని మరి అప్పుడే ఎందుకు అరెస్ట్ చేయించలేదని అన్నారు. ప్రతి పట్టా తన చేతుల మీదుగానే పంచిపెట్టానని చెప్పారు. తనతో ఎమ్మెల్యే కూడా ఉన్నారని తెలిపారు.పోలీస్ గ్రౌండ్ లో కూడా లబ్దిదారులకు పట్టాలు పంచిపెట్టానని తెలిపారు. రాని వాళ్లకు పట్టాలను తమ ఇంటికే పంపించామని తెలిపారు. ఇది 2021 ఏప్రిల్ లో జరిగిందని అన్నారు. సీఎం జగన్ పంచిన పట్టాలకు 10 సంవత్సరాలు నిండిన తరవాత సొంత ఆస్తి అవుతుందని చెప్పారన్నారు. ఎన్నికల సమయంలో అధికారులు రిజిస్ట్రేషన్ చేశారని దానితో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఒకవేళ ఈ కేసులో అరెస్ట్ చేసినా కోర్టులు ఉన్నాయని కచ్చితంగా న్యాయపోరాటం చేస్తామని పేర్నినాని చెప్పారు. ఏడాది కాలంగా తనను వేధించడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు.

## లోకేశ్ సవాల్‌ను ఎదుర్కొనే ధైర్యం వైకాపాలో ఎవరికీ లేదు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు.సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని పట్టాభిరామ్ పేర్కొన్నారు. ఈ తరుణంలో గత ప్రభుత్వం పై టీడీపీ నేత పట్టాభి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం అమ్మఒడిని ఒకసారి ఎగ్గొట్టిందని, కోతలు పెట్టుకుంటూ అమలు చేసిందని ఆయన విమర్శించారు.టాయిలెట్ల నిర్వహణ పేరుతో రూ.2,178 కోట్లకు కోత పెట్టారని ఆరోపించారు. ఆ కట్ చేసిన డబ్బులు ఎక్కడికెళ్లాయో తెలియదని పట్టాభి రామ్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం చివరిసారిగా 42.61 లక్షల మందికి అమ్మఒడి ఇచ్చిందని, తమ ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తోందని ఆయన వివరించారు. ఏపీ లో సీఎం చంద్రబాబు ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ, సంస్కరణలు తీసుకొచ్చారని టీడీపీ నేత పట్టాభి వెల్లడించారు.తల్లికి వందనం పథకంపై మాజీ సీఎం జగన్ సహా వైకాపా మూకలు దుష్ప్రచారం చేస్తున్నాయంటూ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం నిజాయితీగా, ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి బిడ్డకు తల్లికి వందనం అమలు చేస్తూ తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేసిందన్నారు. వైకాపా నాయకులు తల్లికి వందనం పథకంపై అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. నారా లోకేశ్ సవాలను ఎదుర్కొనే ధైర్యం వైకాపాలో ఎవరికీ లేదన్నారు. ఆరోపణలు నిరూపించలేక పారిపోయారని, ఇప్పుడు వారు చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సిందేనన్నారు.2019 ఎన్నికల్లో జగన్ ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి బిడ్డకు అమ్మఒడి అమలు చేస్తే ఏడాదికి రూ.10వేల కోట్లు చొప్పున ఐదేళ్లకు రూ.50వేల కోట్లు తల్లుల ఖాతాల్లో వేయాలన్నారు. కానీ జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ఇచ్చింది కేవలం 23,877 కోట్లు. సుమారు రూ.26వేల కోట్లు తల్లులకు ఎగనామం పెట్టిన ఘనుడు జగన్ అని విమర్శించారు. జగన్ పాలనలో అమ్మఒడి లబ్ధిదారుల సంఖ్య భారీగా కోత విధించి ఏటా లబ్ధిదారులను తగ్గించుకుంటూ వచ్చారని దుయ్యబట్టారు. 2021లో 44,48,865 లబ్ధిదారులు ఉండగా, 2023 నాటికి 42,61,965 మందికి కుదించారని వివరించారు. నేడు చంద్రబాబు ప్రభుత్వం 67,27,164 బిడ్డలకు తల్లికి వందనం నిధులు విడుదల చేసిందని, గతం కంటే దాదాపు 25 లక్షల మంది అదనంగా లబ్ధి పొందారని తెలిపారు.

## పిలువగానే చిరంజీవి వస్తారు! ఈటలకు ఆ నిబంధన వర్తించదు

స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను ప్రజలకి వివరిస్తామన్నారు.బీజేపీలో తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ వాళ్ళు చెప్పగలరా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నెక్ట్స్ ప్రెసిడెంట్ ఎవరో

# 'నిద్రలో కనేది కల.. నిద్రపోతున్న సమాజాన్ని మేల్కొలిపేది కళ'



ఎక్స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్? పాండే అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్?దార్? నిర్వహిస్తున్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్? అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది.దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పేరొందిన సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో విద్యా నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచాలన్న సీఎం ఆలోచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ప్లాట్ ఫారమ్‌తో 540 పాఠశాలలలో పని చేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5, వేలకి పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్? భాషలతో పాటు మ్యాథ్స్? బేసిక్స్?ను ఈ సంస్థ అందిస్తోంది.ఫిజిక్స్ వాలా ఇంటర్? విద్యార్థులకు నీట్?, జేఈఈ, క్లాట్? పరీక్షలకు సన్నద్ధులను చేస్తుంది. పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల దృక్కోణంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తుంది. ఖాన్ అకాడమీ రాష్ట్రంలో 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా వీడియో ఆధారిత %ూజువీ%(సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) శిక్షణను అందజేస్తుంది. డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలో ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి క్లాస్? 12 వరకు విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది. పై జామ్ ఫౌండేషన్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్ మరియు కంప్యూటేషనల్ థింకింగ్ పై శిక్షణను అందిస్తుంది.ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు , బాలికల అక్షరాస్యత మరియు విద్యా అవకాశాలను మెరుగుపరుస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.ప్రతిష్టాత్మక 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ - 2024 వేడుక గ్రాండ్ సక్సెస్ అయిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. "నిద్రలో కనేది కల.. నిద్రపోతున్న సమాజాన్ని మేల్కొలిపేది కళ. ఆ కళకు ప్రాణంపోసే సినీ పరిశ్రమను గుర్తించి, గౌరవించే సాంప్రదాయాన్ని ప్రజా ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది. తెలంగాణ చైతన్యానికి ప్రతీక.. తన గళంతో జనంలో స్ఫూర్తిని నింపిన పతాక.. గద్దరన్న స్మృతిలో రాష్ట్ర ప్రభుత్వం తరపున "తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్"ను ప్రారంభించుకోవడం ఆనందంగా ఉంది.తెలంగాణ రైజింగ్ - 2047 ప్రణాళికలో సినీ పరిశ్రమకు ఒక చాప్టర్ ఉండాలన్నది నా ఆకాంక్ష. మన రాష్ట్రం 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. అందులో సినీ పరిశ్రమ వాటా ఉండాలి. ఆ స్థాయికి పరిశ్రమ ఎదగడానికి ప్రజా ప్రభుత్వం నుండి అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తాం. హైటెక్స్ వేదికగా అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో గడచిన 10 ఏండ్ల సినిమాలకు అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక అభినందనలు" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గద్దర్ అవార్డు అందుకున్న సినీ ప్రముఖులు అందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు చెప్పారు.ప్రపంచం గర్వించే స్థాయికి తెలుగు సినిమా ఎదిగిందని ప్రశంసించారు. అలాంటి తెలుగు సినిమాకు హైదరాబాద్ వేదిక కావడం గర్వంగా ఉందని అన్నారు. చిరంజీవి , బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, పవన్ కల్యాణ్, మహేశ్ బాబు, అల్లు అర్జున్ వంటి నటులు వారి వారి స్థాయిలో తెలుగు సినిమా స్థాయిని పెంచారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా కనిపిస్తుంది కానీ కఠినం కాదు.. ఎక్కువ తక్కువ అనే తేడాలు లేకుండా అందరినీ కడుపులో పెట్టుకుని చూసుకుంటుందని ఈ సందర్భంగా సినీ ప్రముఖులకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.సినీ అవార్డులు ఇస్తే బాగుందని నిర్మాత దిల్ రాజుముందుగా ప్రతిపాదించారని తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డ నాటి నుంచి విడుదలైన అన్ని సినిమాలకు అవార్డులు ఇస్తున్నట్లు చెప్పారు. ఇంత మంచి కార్యక్రమానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. హాలీవుడ్ అంటే అమెరికా, బాలీవుడ్ అంటే ముంబై అనే పరిస్థితిని ఇక నుంచి మర్చిపోయి.. అసలు సినిమా అంటేనే హైదరాబాద్ అనే స్థాయికి తీసుకురావాలని అన్నారు. దీనికి దర్శకుడు రాజమౌళి బాధ్యత తీసుకోవాలని సూచించారు. మరో 20 ఏళ్ల పాటు తాను క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని.. తాను ఏ స్థాయిలో ఉన్నా ఇండస్ట్రీ ప్రముఖులకు సహకరిస్తా అని హామీ ఇచ్చారు. 'గద్దర్ అంటే చైతన్యం, గద్దర్ అంటే విప్లవం, గద్దర్ అంటే మార్పు. ఆయన స్ఫూర్తితోనే తాము పోరాటాలు చేశాం. రాష్ట్రాన్ని సాధించాం. అలాంటి గొప్ప వ్యక్తి పేరు మీద అవార్డులు ఇవ్వడానికి మేము గర్వంగా ఫీలవుతున్నాం' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# తల్లికి వందనం సూపర్ సక్సెస్.. జగన్ కడుపుమంట మూడింతలు పెరిగింది

పెరిగిందని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు.మరోసారి తన విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారని మండిపడ్డారు. ఆరుగురు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న తల్లులు, అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదని వెల్లడించారు. గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయన్నారు. దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం జగన్ రెడ్డి బ్రాండ్ అని దుయ్యబట్టారు.వైకాపా పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలే అందరూ చేస్తారనుకుంటే ఎలా అని ప్రశ్నించారు. మాది ప్రజా ప్రభుత్వం తప్పు చెయ్యం.. చెయ్యనివ్వమని స్పష్టం చేశారు. జగన్ రెడ్డికి కడుపు మంటగా ఉన్నట్టుంది.. రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను వాడండి.. కాస్త తగ్గుతుందని ఎద్దేవా చేశారు.'తల్లికి వందనం' కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లో ఘన విజయం సాధించడం, ఎంతమంది పిల్లలుంటే అంత మంది చిన్నారులకి ఒక్కక్కరికి పదిహేను వేలు చొప్పున తల్లుల ఖాతాల్లో జమకావడం జరిగింది.దీంతో ఏపీలో తల్లుల కళ్లలో ఆనందం తొణికిసలాడుతుండటం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లో మరింత ఉత్సాహాన్ని నింపినట్టుంది. ఈ పథకం గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ వైసీపీ పార్టీ వ్యాఖ్యల్ని రెండు రోజులుగా తీవ్రంగా ఖండిస్తున్న నారా లోకేష్ ఇవాళ మరో అడుగు ముందుకేశారు. ఫన్నీ.. ఫన్నీ సెటైర్లతో వైసీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డికి చురకలంటించారు. ఈ మేరకు లోకేష్ తన ఎక్స్ సోషల్ మీడియా హ్యాండిల్‌లో ఒక పోస్ట్ పెట్టారు. ఆ పోస్టులో లోకేష్ ఏమన్నారంటే..'తల్లికి వందనం సూపర్ సక్సెస్! తల్లుల కళ్లలో ఆనందం చూసి జగన్ రెడ్డి గారి కడుపు మంట మూడింతలు పెరిగింది. మరోసారి తన విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారు. ఆరుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న తల్లులు, లేదా అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదు. గ్రామ సచివాలయం, లేదా వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయి.. దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం మీ బ్రాండ్ జగన్ రెడ్డి గారు. మీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలే అందరూ చేస్తారు అనుకుంటే ఎలా? మాది ప్రజా ప్రభుత్వం తప్పు చెయ్యం..చెయ్యనివ్వం. జగన్ రెడ్డి గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది. రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను వాడండి.. కాస్త తగ్గుద్ది.' అంటూ సెటైర్లు వేశారు మంత్రి నారా లోకేష్.క్రొయేషియాలో పర్యటిస్తారు. ఈ సమయంలో ఆయన జీ7 శిఖరాగ్ర సమావేశానికి కూడా హాజరవుతారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధాని మోదీ చేస్తున్న తొలి విదేశీ పర్యటన ఇదే. ఆదివారం సాయంత్రం ప్రధాని మోదీ సైప్రస్ చేరుకున్నారు. ఈ క్రమంలో సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్ స్వయంగా ఎయిర్ పోర్టుకు వచ్చి మోదీకి ఘన స్వాగతం పలికారు.ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ సైప్రస్‌కు చేరుకున్న చిత్రాలను సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పంచుకున్నారు. విమానాశ్రయంలో తనను స్వాగతించిన ప్రత్యేక గౌరవానికి సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పర్యటన భారతదేశం-సైప్రస్ సంబంధాలకు, ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడి సహా ఇతర రంగాలలో ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు.సైప్రస్ పర్యటన అనేక కారణాల వల్ల చారిత్రాత్మకంగా ఉండబోతోందని భారత హైకమిషనర్ మనీష్ అన్నారు. మన దేశం నుంచి ఒక ప్రధాన మంత్రి రెండు దశాబ్దాల తర్వాత ఈ దేశం వెళ్లినట్లు గుర్తు చేశారు. ఈ దేశానికి ప్రధాని మోదీ తొలిసారిగా పర్యటన చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో వాణిజ్యం, సాంకేతికత, పర్యాటకం, పెట్టుబడులలో అత్యంత ముఖ్యమైన ఫలితాలు ఉంటాయని భావిస్తున్నట్లు చెప్పారు. రక్షణ, భద్రతా సహకారం, వ్యాపారం, ప్రజల మధ్య సంబంధాలతోపాటు ప్రపంచ, ప్రాంతీయ సమస్యలపై కూడా చర్చిస్తామని వెల్లడించారు.ప్రధాని మోదీ సైప్రస్ అధ్యక్షుడితో చర్చలు జరుపుతారు. దీంతో పాటు, ఆయన లిమాసోల్‌లో వ్యాపార నాయకులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సైప్రస్ పహల్గామ్ ఉగ్రవాద దాడిని ఖండించింది.

# సుపరిపాలన అంటే ఇదేనా పవన్'

ఆమె పేర్కొన్నారు.అమలు చేయలేని హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను చేస్తున్నారని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను ఎప్పుడు అమలు చేస్తోందని ఆర్కే రోజా ప్రశ్నించారు.ఈ క్రమంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై మాజీ మంత్రి రోజా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సూపర్ సిక్స్ అమలు చేయకపోవడమే సుపరిపాలనా? డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని ఆమె ప్రశ్నించారు. రూ.1.60లక్షల కోట్లు అప్పులు చేయడం సుపరిపాలన? విద్యుత్ చార్జీలు పెంచడం సుపరిపాలన? అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఏది సుపరిపాలనా పవన్ కళ్యాణ్ అంటూ మాజీ మంత్రి రోజా దుయ్యబట్టారు. ఈ తరుణంలో ఎవరు ఎక్కడ చస్తే నాకేంటి అన్నట్లు పవన్ కళ్యాణ్ ఉన్నారని ఆమె వ్యాఖ్యానించారు. విద్యార్థులు, రైతులు ఇబ్బందులు పడుతుంటే పవన్ కళ్యాణ్ నిద్రపోతున్నారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని మాజీ మంత్రి రోజా మండిపడ్డారు.సుపరిపాలన కాదు సుద్దు దండగా పాలన అని మాజీ మంత్రి ఆర్‌కే ఆరోజా అన్నారు. రూ.1,60,000 కోట్లు అప్పు చేయడం సుపరిపాలన? అని ప్రశ్నించారు. తాజాగా ఆమె మీడియాతో మాట్లాడారు."రూ. 81వేలకోట్లు ప్రజలకు ఎగనామం పెట్టడం సుపరిపాలన ? సూపర్ సిక్స్ అమలు చేయకపోవడమే సుపరిపాలన అంటారా? ఆడపిల్లను అత్యాచారాలు చేయడం చంపడం సుపరిపాలన ? రాష్ట్రం మొత్తం గంజాయి డ్రగ్స్ డోర్ డెలివరీ చేయడం, విద్యుత్ ఛార్జీలు పెంచడం సుపరిపాలన అంటారా? సీబీఎన్ అంటేనే ఒక పెద్ద మోసం.. సి అంటెడ చీటింగ్ బి అంటే బాదుడే బాధుడు, ఎన్ అంటే నేరాలు.. అధికారికంలోకి రావడమే పెట్రోల్, డిజిల్, విద్యుత్ ఛార్జీలు పెంచారు పొదలి లో జగన్ కొచ్చిన జన సునామిని చూసి భయపడి తల్లికి వందనం అమలు చేశారు. అమ్మ ఓడి పథకం చరిత్రలో నిలిచిపోతుంది అందుకే మీరు అ పథకం అమలు చేస్తున్నారు.. జగన్ స్కూల్స్ అభివృద్ధి కోసం రెండు వేలు డబ్బు కట్ చేస్తే సైకో అన్నారు. ఇప్పుడు మిమ్మల్ని సైకో అనాలా సైతాన్ అనాలా? లోకేషాజోకేషా .అని నవ్వకుంటున్నారు" అని రోజా వ్యాఖ్యానించారు.అనంతరం పవన్ కళ్యాణ్‌పై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎవరు ఎక్కడ చస్తే నాకేంటి అన్నట్టు పవన్ కళ్యాణ్ ఉన్నారన్నారు. తనకు ఫ్యాకేజీ, పవర్ ఉంటే చాలు అని పవన్ ఉన్నారని.. విద్యార్థులకు, రైతులకు ఇబ్బందులు పడుతున్న పవన్ నిద్రపోతున్నారని విమర్శించారు.కూటమి ప్రభుత్వానికి హానీమూన్ పిరిడ్ ముగిసిందని సంచలన వ్యాఖ్యలు చేశారు%ొ% అధికారులు, వైసీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. కూటమీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని.. రైతుల్లో కూడా కులాన్ని చూసి మోసం చేస్తున్న ప్రభుత్వం ఓటమి ప్రభుత్వమన్నారు. సనాతన యోధుడు పవన్ కళ్యాణ్ ఏమయ్యాడో తెలియడం లేదని.. వరుసగా ఆలయాలు కూలిపోతుంటే పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. చంద్రబాబు నూ ఎమ్మెల్యే, పోలీసులకు భయం లేదు.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం మెడలు వచ్చేలా వైసీపీ పనిచేస్తుందని తెలిపారు. ఏడాది కాలంగా ఏమీ చేయకుండానే సూపర్ సిక్స్ అమలు చేశామని సిగ్గు లేకుండా అబద్దాలు చేబుతున్నారని మండిపడ్డారు.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నాలిక మడత పెట్టింది చంద్రబాబు అని ఆరోపించారు.

# 'ఆ ఘటనపై లోతుగా విచారణ చేయాలి'

లేకుండా ఆధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్టకరం అన్నారు.శ్రీకాకుళం జిల్లా హిరమండలం సమీపంలోని కూర్మ గ్రామంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి పవన్ కళ్యాణ్ సూచనలు చేశారు.ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలి అని తెలిపారు. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం అన్నారు. సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పడింది. కూర్మ గ్రామ వాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్ళలో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులకు సూచించారు.శ్రీకాకుళం జిల్లా హిరమండలం మండల పరిధిలోని కూర్మ గ్రామంలో ప్రశాంతతకు భంగం వాటిల్లింది. ఆధ్యాత్మిక చింతనతో, ప్రకృతి ఒడిలో జీవనం సాగించే ఈ గ్రామంలోని ఇస్కాన్ రాధాకృష్ణ మందిరం కొన్నిరోజుల కిందట జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఇది ప్రమాదవశాత్తూ జరిగిందా లేక ఎవరైనా దుండగులు ఉద్దేశపూర్వకంగా నిప్పుపెట్టారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి దుశ్చర్యలు జరిగాయని మందిర నిర్వాహకుల్లో ఒకరైన ప్రభుదాస్ పోలీసులకు వివరించారు.ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం అని పేర్కొన్నారు. సమగ్ర దర్యాప్తు జరిపి, నిజానిజాలు నిగ్గు తేల్చాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన చేశారు."ఆధునిక హంగులు లేకుండా అధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్టకరం. శ్రీకాకుళం జిల్లా హిరమండలం సమీపంలోని కూర్మ గ్రామంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి సూచనలు చేశాను. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలి. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాము. సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైంది. కూర్మ గ్రామవాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్ళల్లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకొంటూ జీవిస్తున్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలి" అని పవన్ స్పష్టం చేశారు.జల దోపిడీ-కాంగ్రెస్ మౌనం'పై మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. కేటీఆర్ మీద, బీఆర్ఎస్ నాయకుల మీద అక్రమ కేసులు పెట్టడంలోనే బిజీగా ఉన్నారని ఆరోపించారు. ప్రతిపక్షాలపై ఇరిటేషన్ తప్ప, ఇరిగేషన్‌పై ఈ ప్రభుత్వానికి దృష్టి లేదని పేర్కొన్నారు. ఏపీ అక్రమ ప్రాజెక్టు కడుతుంటే మౌనం వెనుక ఉన్న కారణం ఏంటని ప్రశ్నించారు. గోదావరి-బనకచర్లకు టెండర్లు పిలుస్తుంటే ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు. కృష్ణా నీళ్లు తాత్కాలిక ఒప్పందానికి మించి ఏపీ తీసుకుపోతుంటే ఎందుకు మాట్లాడడం లేదన్నారు. గోదావరి నదిలో తెలంగాణకు ద్రోహం తలపెడితే ఎందుకు స్పందించరని ప్రశ్నించారు.నిధులు, నదుల నీళ్లు రెండూ ఆంధ్రాకే అన్నట్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని హరీశ్ రావు ఆరోపించారు. తెలంగాణకు మాత్రం గుండు సున్నా అని అన్నారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా నిధుల్లో, నదుల్లో అన్యాయం జరుగుతున్నా ఎందుకు సైలెంట్ అయ్యారని అన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉండి నోరు మెదపడం లేదన్నారు. రెండు టీఎంసీల బాబ్లీ ప్రాజెక్టు కోసం మహారాష్ట్ర మీద చంద్రబాబు పెద్ద పోరాటం చేశారని.. మరి నేడు 200 టీఎంసీల బనకచర్ల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలని అన్నారు. అయినా.. రేవంత్ రెడ్డి ఒక్క మాట కూడా మాట్లాడడం లేదన్నారు. గోదావరి - బనకచర్ల ప్రాజెక్టును నియంత్రించాల్సిన కేంద్రం నిధులు సమకూర్చుతూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నదని పేర్కొన్నారు. ఒప్పందానికి మించి ఏపీ కృష్ణా నీటిని తీసుకుపోతున్నా ఎందుకు స్పందించరని నిలదీశారు. బనకచర్ల ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ తదితర అనుమతులు లేకున్నా ప్రాజెక్టు నిర్మించేందుకు ఏపీ సిద్ధపడిందని.. అంతేకాకుండా ఈ నెలాఖరులోనే టెండర్లు పిలిచేందుకు ఏపీ రెడీ అయిపోయిందని పేర్కొన్నారు. అంతేకాకుండా.. గోదావరిలో వృథాగా పోతున్న 200 టీఎంసీల వినియోగానికి బనకచర్ల నిర్మిస్తున్నామని చంద్రబాబు చెబుతున్నా.. 400 టీఎంసీల తరలించే కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. ఆ మేరకు కెపాసిటీతో సొరంగాలు, కెనాల్స్ తవ్విస్తున్నట్లు స్వయంగా ఏపీ ప్రభుత్వం కేంద్రానికి సమర్పించిన ఫిజిబులిటీ రిపోర్టులో పేర్కొందని తెలిపారు.'చంద్రబాబుతో మీకు ఉన్న దోస్తానా కోసం తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెడతారా రేవంత్? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ కంటే పది రెట్ల నిధులు ఆంధ్రకు ఇచ్చామని స్వయంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆంధ్రాలో చెప్పారని పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న పరపతితో చంద్రబాబు నదుల అనుసంధానం పేరుతో నిధులు తెచ్చుకున్నారని అన్నారు. అయినా.. రేవంత్‌రెడ్డి, మంత్రుల్లో కదలిక లేదన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరవాలని డిమాండ్ చేశారు. నష్టం పూర్తిగా జరగకముందే గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అడ్డుకావాలని డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ మంతులు నాడు సమైక్య రాష్ట్రంలో బానిసల్లాగా బతికారని.. నేడు రాష్ట్ర ప్రయోజనాలు పక్క రాష్ట్రానికి తాకట్టు పెడుతున్నారని అన్నారు. గోదావరి నదిలో బీజేపీ, ఏపీ ప్రభుత్వం తెలంగాణకు ద్రోహం తలపెడితే కాంగ్రెస్ ఎందుకు స్పందించడం లేదన్నారు. ఏపీ పునర్విభజన చట్టానికి తూట్లు పొడుస్తున్నదని ఆరోపించారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను ఏపీ ప్రభుత్వం అడ్డుకుందని.. మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అడ్డుపడడం లేదని నిలదీశారు.బనకచర్లను అడ్డుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పోరాటానికి సిద్ధమైనా వారితో బీఆర్ఎస్ పార్టీ కలిసొస్తుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేద్దామంటే కూడా సహకరిస్తామని చెప్పారు. అంతేకాకుండా.. వెంటనే అఖిలపక్షం మీటింగ్ పెట్టాలని, అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.

# విద్యుత్ ఘాతం తో గేదె మృతి



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన కొట్టే సాయిలు లాలయ్య రైతు యొక్క గేదె విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. రామారావు అనే రైతు యొక్క పొలంలో ట్రాన్స్ఫార్మర్ కిందికి ఉండడంతో, గేదె మేత మేసుకుంటూ ట్రాన్స్ఫార్మర్ దగ్గరికి వచ్చింది. ట్రాన్స్ఫార్మర్ యొక్క కరెంటు తీగలు క్రిందికి ఉండడంతో గేదెకు కరెంటు షాక్ కలిగి అక్కడికక్కడే మృతి చెందింది. ఆ గేదె యొక్క విలువ సుమారు 80000 వేల రూపాయలు ఉంటుందని రైతు తెలిపారు. అధికారులు స్పందించి తమకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.

# ప్రభుత్వ కళాశాలలో చదవండి మీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోండి - రఘు మాజీ ఎంపీపీ.



బీర్కూర్ మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీర్కూర్ లో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఇంచార్జ్ హెచ్ఎం అయినా రాధా కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎంపీపీ రఘు ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు అన్ని సౌకర్యాలతో మన ప్రాంతం బీర్కూర్లోనే ప్రభుత్వ కళాశాల ఉంది కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి ఇక్కడే అడ్మిషన్ తీసుకొని మీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, రిటైర్ట్ టీచర్ విఠల్, కాకయ్య, అధ్యాపకులు చంద్ర శేఖర్ , రంజిత్ సా, దేవిసింగ్, సౌమ్య,సతీష్,నారా గౌడ్ ,సుభాష్, బాలకిషన్ , రాకేష్ మరియు విద్యార్థులు వారి తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు

# బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు జన్మదిన వేడుకలు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్ ),జూన్ 16: బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు ముదిరాజ్ జన్మదినం సందర్భంగా బీబీపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. కామారెడ్డి జిల్లా లో బిసి సంఘాన్ని స్థాపించి అంచెలంచెలుగా క్షేత్ర స్థాయిలో



విస్తృతపరిచేలా మండల కమిటీలు స్థాపించి బిసి ల చైతన్యం కోసం పాటుపడుతున్న నీల నాగరాజు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ బానుప్రియ,బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి, విద్యావంతుల వేదిక జాతీయ అధ్యక్షులు డా.నాగరాజ్ గౌడ్,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సభావత్ వినోద్ నాయక్,ప్రధాన కార్యదర్శి దయాకర్, స్టాఫ్ నర్స్ సుమంగలి,ఉపాధ్యక్షులు నిశాంత్ గౌడ్,రవి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), జూన్ 16: రవాణా శాఖాధికారి కి వినతిపత్రం అందజేసిన బీసీ విద్యార్థి సంఘం, తెలంగాణ జనసమితి(టి జె ఎస్) గిరిజన విద్యార్థి సంఘాల(జి వి ఎస్) జిల్లా అధ్యక్షులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి ప్రయివేట్ పాఠశాలల యొక్క ఫిట్నెస్ లేని బస్ లను వెంటనే సీజ్ చేయాలన్నారు.పూర్తి ఫిట్నెస్ ఉండి అన్ని సదుపాయాలు ఉన్న బస్ లకు మాత్రమే అనుమతివ్వాలని,అనుభవం ఉండి 50 సంవత్సరాలు నిండని డ్రైవర్లను మాత్రమే వినియోగించాలన్నారు.ప్రతీ బస్ లో అత్యవసరద్వారం,ఫైర్ అలారం మంటలు ఆర్పే పరికరం,ప్రథమ చికిత్స కోసం బాక్స్,బస్ కిటికీలకు ఇనుప గ్రిల్స్,చిన్న పిల్లలు రోడ్డు దాటేటప్పుడు సహాయం కొరకు హెల్పర్ లు ఉండేలా ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్,గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సభావత్ వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యంగెస్ట్ పవర్ లిఫ్టర్ గా హువిష్క ఆరిమ రికార్డు...




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివ కుమార్(శుభోదయం న్యూస్),జూన్ 16: దేహ దారుడ్యానికి పవర్ లిఫ్టింగ్ క్రీడలు ఎంతగానో దోహదపడతాయని డబ్ల్యూ పిసి తెలంగాణ ప్రెసిడెంట్ రేఖ, ఫిట్నెస్ ట్రైనర్ పర్మిందర్ సేతి అన్నారు. డబుల్ పిసి తెలంగాణ ఓపెన్ డిస్టిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మూడు సంవత్సరాల పాప హువిష్క ఆరిమా అరుదైన రికార్డు సృష్టించారు. తెలంగాణలోనే యంగెస్ట్ పవర్ లిఫ్టర్ గా హువిష్క రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా కోచ్ సంజీవ కిరణ్ కుమార్ తన కుమార్తె యంగెస్ట్ పవర్ లిఫ్టర్ గా రికార్డు సృష్టించినందుకు తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిమ్రాన్ ప్రొఫెషనల్ పవర్ లిఫ్టర్, పోటీదారులు తదితరులు పాల్గొన్నారు

## 11 ఏళ్ల పాలనపై ఈ నెల 22న భారీ బహిరంగ సభ
# మీడియా సమావేశంలో ఈటల రాజేందర్..



తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), జూన్ 26: భారతీయ జనతా పార్టీ, కేంద్ర నాయకత్వం 11 సంవత్సరాల మోడీ పరిపాలనలో జరిగిన అభివృద్ధి, ప్రపంచవ్యాప్తంగా దౌత్య రంగాలలో సాధించిన విజయాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని పిలుపుమేరకు మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ఇంపీరియల్ గార్డెన్స్ లో ఒక సభను ఏర్పాటు చేసుకోబోతున్నామని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుల రాజేందర్ స్పష్టం చేశారు. సోమవారం కంటోన్మెంట్ ఇంపీరియల్ గార్డెన్లో మీడియా సమావేశం ఏర్పాటు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈనెల 22న నాడు మోడీ 11 సంవత్సరాల పాలనపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. అలానే సంవత్సర కాలంలో మల్కాజ్గిరి ప్రజానీకానికి మేం చేసిన పనులను, ఉద్యమాల పరంపర, పరిష్కరించిన సమస్యలను మా ప్రజానీకానికి వివరిస్తాం. విక్రమ్ రెడ్డి, గిరి వర్ధన్ రెడ్డి నాయకత్వంలో ఒక కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసుకొని ఏడు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు వివరించబోతున్నాం. మాకు మద్దతు తెలిపిన గేటెడ్ కమ్యూనిటీ ప్రజలు, బస్తీ వాసులు, కాలనీలలో ఉండే ప్రజల దగ్గరకు వెళ్లి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోర్డు నామినేటెడ్ సభ్యుడు బానుక నర్మదా మల్లికార్జున్, బి ఎన్ శ్రీనివాస్. నరసింగ రావు, బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తెలంగాణా స్టేట్ బ్యూరో - దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్) జూన్ 16: చేర్యాల మండల పరిధిలోని జెడ్ పి హెచ్ ఎస్ అర్జున పట్ల పాఠశాలలో 2004... 2005 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఘనంగా కన్నుల పండుగగా, అత్యంత వైభవంగా, అంగరంగ వైభవంగా శాలువాతో, పూలదండలతో పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తపరిచారు. అనంతరం పూర్వ విద్యార్థులు వారి అనుభవాలను పంచుకున్నారు. ఆనాటి పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడారు. అనంతరం పూర్వ విద్యార్థులు వారికి విద్య నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి లింగంపల్లి బాబు మరియు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత అందర్నీ కలవడం సంతోషంగా, ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులైన నరసయ్య సదానందం రాజేశం సీతారాములు ఉదయ్ ప్రకాష్ విక్రమ్ మైసయ్య త్రివిక్రమ్ శర్మ అనుపమ నవజీవన్ నరసింహులు తదితర పూర్వ ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# శాశ్వత ప్రాతిపదికన పాలిటెక్నిక్ కళాశాల శాశ్వత భవనం..
## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు, నియోజకవర్గం ఇన్చార్జ్ - భాస్కర్ (శుభోదయం న్యూస్): పటాన్చెరు నియోజకవర్గ కేంద్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దడంలో భాగంగా.. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల భవనంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో ఏడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 15 అదనపు తరగతి గదులు పూర్తయ్యాయని.. అతి త్వరలో వాటిని ప్రారంభించనున్నట్లు స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇటీవల పటాన్చెరు కు మంజూరైన పాలిటెక్నిక్ కళాశాలకు




శాశ్వత ప్రాతిపదికన తోషిబా కంపెనీ సహకారంతో 14 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆధునిక వసతులతో భవనం నిర్మించేందుకు ప్రతిపాదన సిద్ధం చేశామని ఆయన తెలిపారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకీ పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు నిర్మించాలన్న లక్ష్యంతో.. గత సంవత్సరం గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో ఏడు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే ప్రతి తరగతి గదికి ఫర్నిచర్ అందించనున్నట్లు తెలిపారు. అతి త్వరలో వీటిని ప్రారంభించి.. విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు. ఇటీవల మంజూరైన పాలిటెక్నిక్ కళాశాల తరగతుల కోసం డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని కొన్ని గదులను కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే శాశ్వత ప్రాతిపదికన భవనం నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. తోషిబా పరిశ్రమ సహకారంతో 14 కోట్ల రూపాయలతో ఆధునిక వసతులతో నిర్మించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే భూమిని సైతం కేటాయించడం జరిగిందని తెలిపారు. వీటితోపాటు మండల పరిషత్, జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలోనూ కోటి రూపాయలతో అదనపు తరగతి గదులు నిర్మించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శివనగర్ గ్రామంలో జిల్లా పరిషత్
# ఉన్నంత పాఠశాల ఆవరణలో....
### న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో 50 లక్షల రూపాయలతో తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన



పటాన్చెరు, నియోజకవర్గం ఇంచార్జ్ - భాస్కర్ (శుభోదయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల పరిధిలోని శివనగర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ అదనపు తరగతి గదులతో పాటు రెండు అదనపు అంతస్తులు నిర్మించేందుకు కోటి రూపాయల నిధులు కేటాయించేందుకు న్యూ ల్యాండ్ పరిశ్రమ యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి తరగతి గదులను అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, న్యూ ల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులు డి.వి.రెడ్డి, రాజు, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలు - విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో!
## ప్రజావాణి లో అదనపు కలెక్టర్ దాసరి వేణు కి బూరుగు వంశీకృష్ణ (బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికర ప్రతినిధి) ఫిర్యాదు



రామగుండం మండలం, రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్):పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం పరిధిలో అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నడుస్తున్నాయి. ముఖ్యంగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్ సప్తగిరి కాలనీ, గోదావరిఖని, క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్, ఆపిల్ కిడ్స్, గుడ్ మార్నింగ్ గ్రామర్ స్కూల్, ఉషోదయ హై స్కూల్, మార్గదర్శి హై స్కూల్, రెయిన్బో హై స్కూల్, స్పెక్ట్రా హై స్కూల్, మాతృమందిర్ హై స్కూల్ మొదలైన వివిధ పాఠశాలలు జీఓ ఎంఎస్ నెం.1 ప్రకారం అవసరమైన ప్రభుత్వ అనుమతులు లేకుండానే నడుస్తున్నాయి. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు చూపిస్తూ తల్లిదండ్రులను అయోమయంలోకి నెట్టి వేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్ను అధిక ధరలకు విక్రయిస్తు తల్లిదండ్రుల వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారు. ఈ అక్రమ కార్యకలాపాలను రామగుండం ఎం ఈ ఓ మరియు పెద్దపల్లి జిల్లా డి ఈ ఓ ఊహించదగినంతగా సహకరిస్తున్నారని, వారు లబ్ధి పొందుతూ లేనివి ఉన్నట్టుగా సృష్టించి ప్రైవేటు పాఠశాలలను అనుమతించినట్లు స్థానికంగా తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యా వ్యవస్థపై ప్రజల నమ్మకం తక్కువవుతోంది. కాబట్టి చట్టబద్ధంగా అనుమతులు లేని పాఠశాలలపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి, బాధ్యత లేని అధికారులపై విచారణ జరిపి చట్ట పర మైన మరియు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని బూరుగు వంశీ కృష్ణ అధికార ప్రతినిధి బీఆర్ఎస్(యువజన విభాగం) రామగుండం నియోజకవర్గం ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ దాసరి వేణు గారికి ఫిర్యాదు చేయడం జరిగినది.

# రామగుండం ప్రాజెక్టు పరిధిలో మార్కండేయ కాలనీ లో పెద్ద ఎత్తున సామూహిక అక్షరాభ్యాసం




గోదావరిఖని టౌన్, రిపోర్టర్ - సురేష్,(శుభోదయం న్యూస్): రామగుండం ప్రాజెక్ట్ పరిదిలో రాంమందిర్ సెక్టార్ పరిధి లోని మార్కండేయ కాలనీ లో పెద్ద ఎత్తున సామూహిక అక్షరాభ్యాసం అన్నప్రాసన. శ్రీమంతాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సీడీపీఓ మెడమ్ అలేఖ్య పటేల్, సూపర్వైజర్ జమున, రాంమందిర్ సెక్టార్ అంగన్వాడి టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు. ఫ్రీసూల్ పిల్లల తల్లులు బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య హై స్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్ ను సందర్శించిన ప్రముఖ సామాజిక కార్యకర్త విమలక్క



రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి,(శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ ప్రజా గాయకురాలు, సామాజిక కార్యకర్త విమలక్క గారు నేడు శ్రీ చైతన్య హై స్కూల్ %-% గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్, సంజయ్ గాంధీ నగర్, గోదావరిఖని ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గోదావరిఖని వంటి ప్రాంతాల్లో డిజిటల్ తరగతి గదులతో కూడిన ఆధునిక విద్యా వసతులు కల్పిస్తూ, గుణాత్మక విద్యను అందించడంలో పాఠశాల నిర్వహణ అద్భుతంగా పని చేస్తోంది అంటూ ప్రశంసలు కురిపించారు. ఇదే ప్రాంతంలో ఇలా ముందుగా డిజిటల్ తరగతులు అందుబాటులోకి తేవడం అనేది తొలి ప్రయత్నం అని పేర్కొన్నారు. పాఠశాల నిర్వాహకులు మరియు డైరెక్టర్ అమిత్ రెడ్డి ఆధ్వర్యంలో విమలక్క ని సాదరంగా ఆహ్వానించి, సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠ్య విద్యతో పాటు నైతిక విలువలు మరియు క్రమశిక్షణను బోధించాలన్నది స్కూల్స్ బాధ్యతగా పేర్కొన్నారు. ఇవి వారి భవిష్యత్‌ను విజయవంతంగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. విమలక్క సందర్శన పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. పాఠశాల గుణాత్మక విద్యను మానవీయ విలువలతో కూడిన హోలీస్టిక్ విద్యను అందించేందుకు ముందడుగు వేస్తోంది.

## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన నీలం మధు ముదిరాజ్..

### ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని శాలువాలతో సత్కరించిన నీలం మధు



పటాన్చెరు, నియోజకవర్గం ఇంచార్జ్ - భాస్కర్ (శుభోదయం న్యూస్): నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించనున్న సందర్భంగా హైదరాబాద్ ఆరామ్ గార్ లోనీ మంత్రి



నివాసంలో ఆయనను కలిసి పూల బొకే అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నీలం మధుని మంత్రి ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఆలింగనం చేసుకుని సాదరంగా ఆహ్వానించి ఇరువురు శాలువలతో సత్కరించుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని అమలు చేస్తూ అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి అందరం కలిసికట్టుగా పనిచేస్తూ మన వర్గాల సమస్యలు,ఆర్థికాభివృద్ధి, రాజకీయ అవకాశాలకు కృషి చేద్దామని చర్చించుకున్నారు.

## కేటీఆర్‌కు సంఘీభావంగా తెలంగాణ భవన్ చేరుకున్న బీఆర్ఎస్ నేతలుకాంగ్రెస్ కుట్రలను ఎండగడతాం



పటాన్చెరు, నియోజకవర్గం ఇన్చార్జి - భాస్కర్ (శుభోదయం న్యూస్): ఫార్ములా ఈ రేస్ కేసు విచారణలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)ను సోమవారం నాడు ఏసీబీ అధికారులు విచారించనున్న నేపథ్యంలో, ఆయనకు సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నేతలు తెలంగాణ భవన్‌కు చేరుకుంటున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, బాల్ రెడ్డి వెంకటేశం గౌడ్ తెలంగాణ భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసే విధంగా 420 హామీలు, ఫేక్ డిక్లరేషన్లు ఇచ్చిందని, అసత్యాలు చెప్పి అధికారాన్ని కాజేసిందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పుడు ఆ మోసాన్ని కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు బనాయించి వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. అయినా ఎన్ని కుట్రలు చేసినా, బీఆర్ఎస్ పార్టీ వెనక్కి తగ్గదని, ప్రజల మద్దతుతో పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమైందని, ప్రజలు నిజమైన నాయకత్వాన్ని గుర్తించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల సత్యనారాయణ, వాసుదేవ రెడ్డి,సూర్యనారాయణ, ఆంజనేయులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ పశువర్ధక, మత్స్య, డైరీ డెవలప్మెంట్ శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ని కలిసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హైదరాబాద్‌లో నూతన తెలంగాణ రాష్ట్ర పశువర్ధక, మత్స్య, డైరీ డెవలప్మెంట్, క్రీడల మరియు యువజనుల శాఖ మంత్రి గౌరవ డాక్టర్ వాకిటి శ్రీహరి గారిని మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పదవి చేపట్టిన డాక్టర్ వాకిటి శ్రీహరి నాయకత్వంలో రాష్ట్ర పశువర్ధక, మత్స్య, డైరీ రంగాల అభివృద్ధికి తోడ్పడే విధంగా సమగ్ర విధానాలు అమలు చేయాలన్న ఆకాంక్షను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వ్యక్తపరిచారు. రాష్ట్రంలోని యువతకు మెరుగైన అవకాశాలు, క్రీడల్లో ప్రోత్సాహం, గ్రామీణ ప్రాంతాలలో పశువుల సంరక్షణ, మత్స్య, డైరీ రంగాల్లో ఆధునికీకరణ కోసం రామగుండం నియోజకవర్గం తరఫున తన సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు హామీ ఇచ్చారు.

# పెద్దపల్లి నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేశాం

### అదనంగా 1000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూన్- 16: పెద్దపల్లి మండలం నిట్టూర్, తుర్కలమద్దికుంట గ్రామాల్లో సోమవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. అనంతరం తుర్కమద్దికుంట గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు దుస్తువులు అందజేసి పిల్లలకు అక్షరాభ్యాసం చేపించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పార్టీలు మరియు రాజకీయాలకతీతంగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు



నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరు పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు తమ ప్రభుత్వం దూరంగా ఉంటుందని గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లు మార్చకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రూ 6 కోట్లకు పైగా ఖర్చు పెట్టి వసతులు కల్పించి అందించామని అన్నారు. రైతన్నలకు 21 వేలకోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్నికల ముందు హడావుడిగా పూర్తికాని ఇండ్లకు, కరెంట్ స్ట్రీట్ లైట్ రోడ్లు, త్రాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌళిక సదుపాయాలు లేకుండానే లబ్ధిదారులను ఎంపిక చేశారని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు కల్పించి 466 ఇండ్లు పంపిణీ చేశామని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మరియు పాఠశాల యాజమాన్యం తదితరులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్ మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మాజీ జడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ ల పునర్ విభజన ఏకపక్షంగా జరుగుతుంది

### పారదర్శకంగా, శాస్త్రీయంగా డివిజన్ల పునర్ విభజన చేయకుండా రిజర్వేషన్ల కు భంగం కలిగిస్తే హైకోర్టు ను ఆశ్రయిస్తాం

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష ని కోరిన మద్దెల దినేష్



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): రామగుండం నగర పాలక సంస్థలో డివిజన్ల పెంపుదలలో భాగంగా డివిజన్ల పునర్ విభజన సందర్భంగా కార్పొరేషన్ అధికారులు పారదర్శకంగ లేకుండా ఆశాస్త్రీయంగా పునర్ విభజన చేయడం పట్ల కొన్ని డివిజన్ల ఇండ్లు, ముఖ్యంగా దళిత సామజిక వర్గ ఓటర్ల గల్లంతు అయినాయని దీనికి కారణం అయిన టౌన్ ప్లానింగ్ అధికారికి అధికార పార్టీ నేతల కనుసన్నల్లో నడుస్తూ వారికి అనుకూలంగా చేస్తున్నారని అనేక ఆరోపణలు ఉన్నాయని కావున వారిపై సమగ్ర విచారణ చేసి ఈ ప్రాంతం నుండి ఆట్టి అధికారిని బదిలీ చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష ని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కోరారు. అనంతరం అయిన మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం కు సోమవారం విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ హర్ష గారిని కలసి డివిజన్ల పునర్ విభజన 50 డివిజన్లు ఉండగా వాటిని 60 డివిజన్లు పెంపుదల కొరకు 04-06-2025 నాడు డ్రాఫ్ట్ నోటిఫికేషన్ అధికారికంగా విడుదల చేయడం జరిగిందని, ఇందులో భాగంగా డివిజన్ ల పునరవిభజన పూర్తిగా ఆశాస్త్రీయంగా ఉందని అసలు కేవలం ఇంటీ పన్నులు వసూలు చేసే సిబ్బంది మరియు రేవన్యూ ఆఫీసర్లు కలసి కేవలం మున్సిపల్ కార్యాలయంలోనే కూర్చొని 24గంటల వ్యవధిలో ఏ విధంగా చేస్తారని, కనీసం డివిజన్ల పర్యవేక్షించకుండా, ఎలాంటి ప్రజా అభిప్రాయసేకరణ చేయకుండా కొంత మంది అధికార పార్టీ నేతలకు అనుకూలంగా అధికారుల తీరు ఉందని అగ్రహం వ్యక్తం చేసారు. అల్ పార్టీ మీటింగ్ లేదు, డివిజన్ ల లో సర్వే లేదు కేవలం అధికార పార్టీ నేతలకు కొంతమందికి అనుకూలంగా చేయడమే అధికారుల ధ్యేయం అన్నారు. ముఖ్యంగా 33వ డివిజన్ అత్యధికంగా ఎస్సి ఓటర్లు ఉండగా ఇట్టి డివిజన్ను రెండు ముక్కులు, ముక్కలుగా చీల్చి ఇందులో రెండు డివిజన్ల గా చేసారని కేవలం ఎస్సిగా కాకుండా చేయడమే దీనికి కారణమని కక్ష్యాపూరితంగా ఎస్సిల పట్ల వివక్ష్యతోనే డివిజన్లో ఎస్సి ఓట్లర్లు మరియు ఇండ్లను గల్లంతు చేసారని ఆవేదన వ్యక్తం చేసారు.పాత 33వ డివిజన్ కొత్తగా ఇప్పుడు పునర్ విభజన లో 41గా మార్చారని, దీనిలో14-2-1 14-2-67 నుండి మాత్రమే డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఉందని14-2-68 నుండి 14-2-667 వరకు గల్లంతు అయినవని వాటిని వెంటనే చేర్చాలని, మరియు పాత డివిజన్ ఏ విధంగా ఉందొ అదే విధంగా చేయాలని డివిజన్ల పునర్ విభజన పేరుతో దళిత సామజిక వర్గానికి చెందిన ఇండ్లను, ఓటర్లను తొలగించకుండా గతంలో ఏ విధంగా ఉండేనో ఆలానే చేయాలి అధికారుల తప్పిదాల వాళ్ళ రిజర్వేషన్ మారె ప్రమాదాలు ఉన్నాయిని పేర్కొన్నారు.స్థానిక కార్పొరేషన్ అధికారులు అధికార పార్టీ కానుసైగలో పనిచేస్తూ వారికి రిజెర్వెషన్లు అనుకూలంగా వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నారని అరోపణలు ఉన్నాయని కవునా అధికార పార్టీ నేతల ఇంట్లో, హోటల్ లలో ఓ టౌన్ ప్లానింగ్ అధికారి కూర్చొని విభజన చేస్తున్నారనే పాత్రికలలో రావడం జరిగిందని, కావున అధికార పార్టీ నేతలకు సహకరిస్తున్న అధికార్లను బదిలీ చేయాలని కోరుతున్నామని, ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ అధికారిని వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేసారు.డివిజన్ లో పునర్విభజన ఏక పక్షంగా జరుగుతున్న తరుణంలో మీరు వీటిని పరిశీలించి అందరికీ ఒకేలా న్యాయం జరిగేలా చూడాలని రిజర్వేషన్లకు భంగం కలగకుండా దళితల పట్ల అధికారులు వివక్ష చూపకుండా సామాజిక న్యాయం జరిగేలా చూడాలని లేని యడల అధికారులు తీరు మారకుంటే వారి ఇష్టానుసారంగా పునర్విభజన చేసి రిజర్వేషన్లకు భంగం కలిగిస్తే గౌరవ హై కోర్టు ను ఆశ్రయిస్తామని దినేష్ డిమాండ్ చేశారు.

## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూన్ -16: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమ నేపథ్యంలో 1031 రైతు వేదికల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండలం, కనుకుల గ్రామంలో రైతు వేదిక లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని రైతులతో కలిసి విన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు,ఆదిరెడ్డి. తహసీల్దార్ మరియు సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు, చిలుక సతీష్,దనాయక్ దామోదర్ రావు, మీసా సత్యనారాయణ, రాంరెడ్డి, సంపత్, అంజయ్య, సాయి, శ్రీనివాస్, మొగిలి, రాజేష్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. రైతులు తదితరులు పాల్గొన్నారు.



## హైయెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న ఈదునూరి శంకర్



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్): పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపెల్లి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం రోజున రక్తదాన కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించినందుకు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హైయెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు ప్రశంస పత్రంను అందజేసినారు. ఈ సందర్భంగా రెండు దశాబ్ద కాలంగా ఈదునూరి శంకర్ చేస్తున్న యువజన చైతన్య సేవా కార్యక్రమాలపై కలెక్టర్ అభినందించినారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు పాల్గొన్నారు.

# గుర్తింపులేని బడికి నోటీసులు అంటించిన విద్యాశాఖ అధికారులు

-విద్యార్థులతో ఆటలాడితే వదిలిపెట్టబోమన్న ఏబివిపి నాయకులు




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూన్ -16: గతకొద్ది రోజులుగా జిల్లాలో చర్చనీయాంశంగా మారిన లక్ష్య, ఐడియల్ పాఠశాల వివాదానికి విద్యాశాఖ అధికారులు తాత్కాలికంగా ముగింపు పలికారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యార్థి (ఏబివిపి) నాయకులు పట్టువదలని విక్రమార్కుల్లా అనుమతిలేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని చేసిన పోరాటంతో దిగివచ్చిన విద్యాశాఖ అధికారులు సోమవారం పాఠశాలకు నోటీసులు అంటించారు. ఈ సందర్భంగా ఏబివిపి విభాగ్ కన్వీనర్ కోడి అజయ్ మాట్లాడుతూ, లక్ష్య పాఠశాలకు అనుమతి లేకపోవడంతో సంస్థ యాజమాన్యం స్థానికంగా ఐడియల్ పేరుగల పాఠశాలతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. అయితే ఐడియల్ పాఠశాల ప్రంగణం మార్పు కాకముందే అడ్మిషన్లు తీసుకోవడం వివాదానికి దారితీసిందని అజయ్ తెలిపారు. పాఠశాలకు అనుమతులు లేకపోవడంతో విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఐడియల్ పేరుతో వెలిసిన పాఠశాల యాజమాన్యం విద్యార్థుల నుండి అడ్మిషన్లు స్వీకరించిందన్నారు. దీంతో విద్యాశాఖ అధికారులకు సమాచారమివ్వగా సిబ్బంది వచ్చి పాఠశాలకు నోటీసులు అంటించినారని తెలిపారు. ఇదిలా ఉండగా నోటీసులు అంటించిన విద్యాశాఖ సిబ్బందిని విలేకరులు వివరణ కోరగా మాట్లాడకుండా వెళ్ళిపోయారు. పాఠశాలకు సీజ్ వేయకుండా కేవలం నోటీసులు అంటించడం పట్ల విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే చూస్తూ ఊరుకోబోమని అజయ్ హెచ్చరించారు. ఆయన వెంట విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, నాయకులు ఎద్దిరాజు అజయ్, ఆకుల వంశీ, పూసాల మోహన్, అరవింద్, తదితర్లు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగారును నిలిపివేయాలి ప్రజాసంఘాల డిమాండ్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూన్- 16: ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఈరోజు గోదావరిఖని భాస్కరరావు భవన్లో నిరసన సభనిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం.అరుణోదయ సాంస్కృతిక సమైక్య చైర్మన్ విమలక్క. సిపిఐ ఎంఎల్ గుర్రం విజయ్ కుమార్. పౌర హక్కుల సంఘం కుమారస్వామి.కే విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు

## తిరుగులేని ఫలితాలతో విజయదుందుభి మోగించిన ఎస్.డి.ఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజి విద్యార్థులు.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): జూన్ 14 వ తేదిన విడుదల అయిన 2025 ఫలితాల నందు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన ఎస్.డి.ఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజి విద్యార్థులు పి. భువన్ తేజ -610 మార్కులు - 221), పివి. జితేంద్ర - 543 మార్కులు 6586), వై ద శిక్షిత్ రెడ్డి - 535 మార్కులు - 8446), ఎం ముని జాహ్నవి - 530 మార్కులు - 9642), బి. హనోక్ స్ఫురణ రాజ్ - 424 మార్కులు - 8774, వై. అఖిల - 414 మార్కులు - 10611 (రాజ%)) తో ప్రభంజనం సృష్టించడంతో ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు విద్యార్థులను వారి కార్యాలయం నందు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మన నంద్యాల విద్యార్థులు ఆల్ ఇండియా లెవెల్ లో ఇలాంటి ర్యాంకులు సాధించిడం మన నంద్యాల జిల్లాకు గర్వకారణం అన్నారు. ఈ సందర్భముగా అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యర్థినీ, విద్యార్థులను మరియు ఇందుకు కృషి చేసిన చైర్మన్ శ్రీ కొండా రెడ్డిని మరియు అధ్యాపకులను మంత్రి ఫరూక్ ప్రత్యేకముగా అభినందించారు. ఇలాంటి అద్భుతమైన ఫలితాలను ప్రతి సంవత్సరం సాధించాలని, మన నంద్యాలను దేశ స్థాయిలో నిలబెట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునట్లు తెలియజేశారు.అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ మాకు ఈ ఫలితాలు రావడానికి గల కారణం మాకు బోధించిన మా అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం అని తెలియజేయడం జరిగినది. ఉత్తమ ఫలితాలు రావడంతో మంత్రి ఫరూక్ చేతుల మీదుగా సన్మానించబడడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తెలిపారు. అలాగే ఈ ఫలితాలు రావడానికి కృషి చేసిన అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం వారికి చైర్మన్ శ్రీ కొండా రెడ్డి ప్రత్యేకముగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ 14వ రాష్ట్ర దైవార్షిక మహాసభలకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆహ్వానం



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల మండలం చాబోలు గ్రామంలో ఉన్న ఏ.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు జులై 13 వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు జరుగు ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ వారి 14వ రాష్ట్ర దైవార్షిక మహాసభలకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సర్కిల్ సెక్రెటరీ వై మరి రెడ్డి , జమాల్ బాషా , శశి కుమార్ , నాగేంద్ర , రోఫ్, సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలన పేదలు మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన వైనం సిపిఎం



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 17 (శుభోదయం న్యూస్):కూటమి ప్రభుత్వం ఏర్పాటై సంవత్సర కాలం గడుస్తున్న పేదలు మధ్యతరగతి ప్రజల కు సంక్షేమ పథకాలు అందించడంలో తీవ్రంగా విఫలమైందని సిపిఎం నాయకులు ఆరోపించారు సోమవారం సిపిఎం కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారడబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో కార్పొరేట్ సంస్థలకు వరాలు కురిపిస్తూ పేదలకు హామీలతోనే సరిపెడుతూ సంక్షేమాభివృద్ధిని విస్మరిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు విమర్శించారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటై జూన్ 12వ తేదీతో ఏడాది పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఏడాదిలో కొనసాగించిన పాలన విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రూపొందించిన 'దారి తప్పుతున్న టిడిపి కూటమి ఏడాది పాలన' పేరుతో రూపొందించిన బుక్లెట్ను సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, కార్యదర్శి వర్గ సురేంద్ర, రంగమ్మ, పార్టీ సీనియర్ నాయకులు డి శ్రీనివాసులు, పట్టణ కమిటీ సభ్యులు రాము నాయక్, సూరి, తిమ్మప్ప, ఉలిగప్ప, మస్తాన్, తదితరులతో కలిపి బుక్ లెట్ను ఆవిష్కరించారు ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటై సంవత్సర కాలమంతా ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ అమలులో నత్తనడక పాలనలా సాగుతోందని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీల వేలాది ఎకరాల భూములు ఇస్తూ పేదలకు ఇంటి స్థలం ఇవ్వడానికి 30 జీవో అమలు చేయడం లేదనిమండిపడ్డారు. మతోన్మాదాన్ని పెంచే విధంగా పాలన నడుస్తోందన్నారు. సూపర్ సిక్స్లో నిరుద్యోగ భృతి నెలకు రూ.3 వేలు ఊసే లేదన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ప్రస్తావనే లేదన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలన్నారని కేవలం మెగా డిఎస్సీ 16,400 పోస్టులు మాత్రం ప్రకటించి పరీక్షలు పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఇంత వరకు ఒక్క ఉద్యోగం ఎక్కడ ఇవ్వలేదన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, అన్నదాత సుఖీభవ రూ.20 వేలు ఊసే లేదన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కోసం ప్రత్యేక నిధి అమలైన పరిస్థితి లేదన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.1500 సంవత్సరానికి రూ.18 వేలు, 19 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలు ఉన్న మహిళకు ఇస్తామని ఇచ్చిన హామీ అమలు ఊసే లేదన్నారు. ఈ ఏడాది వీరికి రూ.32,400 కోట్ల ఎగ్గొట్టారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదన్నారు. తల్లికి వందనం పేరుతో రూ.10 వేల కోట్లు ఇచ్చామంటూ గొప్పలు చెబుతున్నారని, ఇదే ఏడాది చూస్తే విద్యుత్ ఛార్జీల భారం రూ.15500 కోట్లు ప్రజల నెత్తిన భారాన్ని మోపారని విమర్శించారు. జిల్లాలో హెచ్ఎల్సి ఆధునీకరణ పనులు చేపట్టలేదని, హంద్రీనీవా పిల్ల కాలువలు తవ్వకుండా లైనింగ్ పనులు చేస్తున్నారని అన్నారు, అలాగే టిడ్కో, జగనన్న ఇళ్ల పేరుతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేశారని తిరిగి వాళ్లకి ఇళ్లను కట్టబెట్టకుండా అన్యాయం చేశారన్నారు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు కౌలు రైతులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. 319 జీవో ప్రకారం దేవాలయ భూములను 33 సంవత్సరాలకు లీజుకు ఇవ్వడం ద్వారా కౌలు రైతులకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు, మిర్చికి రూ.11700 గిట్టుబాటు ధర లేకపోతే ధర పెంచి కొనుగోలు చేస్తామన్న హామీ అమలు చేయలేదన్నారు. సోలార్ పేరుతో జిల్లాలో లక్షలాది ఎకరాలు భూమి సేకరించి రైతులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. అలాగే కార్మిక చట్టాలను సవరించి ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచడం, మహిళలను రాత్రి డ్యూటీలు చేయించుకోవచ్చని సవరించడం దుర్మార్గం అన్నారు. స్కీం వర్కర్స్, కాంట్రాక్ట్ కార్మికులందరికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేసి రోజు వేతనం రూ.600 ఇవ్వాలని, 200 రోజుల పని, బిల్లులు చెల్లించాలని అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ప్రజలందరూ కలిసి సిపిఎం పార్టీ,ప్రజాసంఘులు చేసే ఉద్యమాలలో పాల్గొని సాదించుకోవాలన్నారు.

## అరుదైన ఏ బి నెగిటివ్ రక్తాన్ని అందించిన లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 17 (శుభోదయం న్యూస్): అరుదైన ఏబీ నెగిటివ్ రక్తాన్ని లెజెండ్ బ్లడ్ఆర్గనైజేషన్ అందించింది వివరాలు లోకి వెళితే పట్టణంలోని వేద ఆసుపత్రిలో సుంకులమ్మ అనే మహిళకు ఏబీ నెగటివ్ రక్తం అవసరం కాగా ఈ విషయాన్ని లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు రంజాన్ కు వారి బంధువులు తెలిపారు అరుదైన ఏబీ నెగిటివ్ రక్తదాత శివాకు ఆయన సమాచారం అందజేసి గోపి బ్లడ్ బ్యాంకుకు వెళ్లి రక్తాన్ని అందించారు ఈ సందర్భంగా శివకు రంజాన్ అభినందనలు తెలిపారు.

## పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు సకాలంలో అందించండి : ఏఐఎస్ఎఫ్




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 17 (శుభోదయం న్యూస్) : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు తక్షణమే నోటు పుస్తకాలు పాఠ్యపుస్తకాలు సకాలంలో అందించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు ఈ మేరకు సోమవారం ఎన్నో డివిజన్ కార్యాలయంలో ఏమో నాగభూషణకు ఓ వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు ప్రారంభం అయిన సందర్భంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు మరియు విద్యార్థులకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు సకాలంలో పూర్తి స్థాయిలో విద్యార్థులకు అందించాలి మరియు ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు లను భర్తీ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వెంకట్ నాయక్ పట్టణ సహాయ కార్యదర్శి మధు పట్టణ నాయకులు శ్యాంసుందర్ నరసింహ రఫీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ టౌన్, నెల్లూరు రోడ్ యందలి శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా హెూమాలు, పూజలు..



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): బద్వేల్ టౌన్ నెల్లూరు రోడ్ యందు వెలసియున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం యందు తేది :15.06.2025, ఆదివారం రోజున తిరుపతి నుండి విచ్చేసిన తిరుచానూరు ఆలయ ప్రధాన పూజారులలో ఒకరైన శ్రీబాలాజీ స్వామి వారి ఆధ్వర్యంలో ఘనంగా హెూమాలు, పూజలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం బాలాజీ స్వామి వారు మాట్లాడుతూ, ఆలయం మిగతా నిర్మాణం వేగంగా జరగాలని, బద్వేల్ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. నేటి పూజలలో భాగంగా వాస్తు హెూమం, సర్వతోభద్ర యాగం, శాంతి పూజా జరిపి స్వామి వారికి ఘనంగా నివేదన చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పైడి కాల్వ శ్రీ చెన్న కేశవ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ హరి నారాయణ స్వామి, కడప జిల్లా ఆర్య వైశ్య వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు, న్యాయవాది శ్రీ పివిఎన్ ప్రసాద్, శ్రీ యోగి వేమన యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీ కొండపల్లి చిన్న సుబ్బారావు, బద్వేల్ ఆర్య వైశ్య వర్తక సంఘం సెక్రటరీ శ్రీ కొలిశెట్టి నాగరాజు, ఆలయ ప్రెసిడెంట్ శ్రీ సముద్రాల విజయ్ కుమార్, ఆలయ ప్రధాన పూజారి యల్. ఫణి కుమార్ శర్మ, పాలక వర్గ సభ్యులు, సంఘ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్): ఈ సమావేశానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా పార్లమెంట్ పరిశీలకుడు అజయ్ రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసేన ఆదిత్య రెడ్డి, అన్నమయ్య జిల్లా పార్టీ అధ్యక్షుడు మరియు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి నరేన్ రామంజుల రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాషా, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాం రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, కడప ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి తదితరులు హాజరయ్యారు.జిల్లాలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల నేతలు, ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై సమాలోచనలు జరిపారు. బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయివరకు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశం పార్టీ శ్రేణులకు నూతన ఉత్తేజాన్ని, స్పష్టమైన దిశను అందించిందని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.

# తల్లికి వందనం.. పేదలకు ప్రయోజనం



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థులకు అందుతున్న ఆర్థిక సాయం పేద కుటుంబాలకు ప్రయోజనకరంగా ఉంటుందని పలువురు టీడీపీ నేతలు అన్నారు. మండల కేంద్రమైన రెంటచింతలలోని ఆంజనేయస్వామిమాన్యంలో తెదేపా మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి ఆధ్వర్యంలో తల్లులు,విద్యార్థులు సోమవారం తల్లికి వందనం పథకం విజయోత్సవ కార్యక్రమం నిర్వహించి ముఖ్యమంత్రి చంద్రబాబు,, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేశ్, ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి చిత్రపటాలకు పూలు చల్లి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు గొంటు సుమంత్ రెడ్డి, బోడపాటి రామకృష్ణ మాట్లాడుతూ పేద విద్యార్థుల భవిష్యత్తుకు తల్లికి వందనం పథకం బలమైన ఆధారంగా నిలిచిందన్నారు. తల్లుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా నిధులు జమ కావడంతో చదువుల్లో వెలుగు నింపిందన్నారు. అసాధ్యమనుకున్న దానిని సీఎం తనకున్న పాలన అనుభవంతో సుసాధ్యం చేశారని కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే ఓర్వలేక కూటమి ప్రభుత్వంపై వైకాపా నేతలు దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మారాసు శ్రీను, షేక్ బుజ్జి, అప్పయ్య, ప్రభు రాజ్, సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం మెగా జాబ్ మేళాలో ఎమ్మెల్యే జూలకంటి




మాచర్ల, నియోజకవర్గ ఇన్చార్జ్ - వేల్పుల చిన్న గురవయ్య. (శుభోదయం న్యూస్): 20 లక్షల ఉద్యోగాలే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఎస్వీఆర్ డిగ్రీ కళాశాల నందు ఏపీ స్కిల్ డెవలప్మెంట్, కళాశాల యాజమాన్యం సయుక్తంగా ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాకు ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో 250 మంది నిరుద్యోగ యువత హాజరుకాగా 11 కంపెనీల వారు దాదాపు132 మందిని ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేసి ఆఫర్ లెటర్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ భావంలేని కవిత,బాధ్యతలేని యువత, బజారునపడ్డ మగువ వలన ఎటువంటి ఉపయోగం లేదని చమత్కరించారు. కష్టపడి చదివించిన తల్లిదండ్రులు పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించి. ఉద్యోగాల వేట కొరకు యువత పరుగులు తీయాలని సూచించారు. ఉన్నత మైన ఉద్యోగాలను సాధించి కుటుంబానికి, పుట్టిన గడ్డకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళాలను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల హామీలో భాగంగా ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా తమవంతు పనిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఏడాదిలో 2250



మందికి ఉద్యోగాలుకూటమి పాలనలో గడిచిన ఏడాది కాలంలో మాచర్ల నియోజకవర్గంలో ఐదుసార్లు జాబ్ మేళాలను నిర్వహించి, దాదాపు 3650 మంది నిరుద్యోగుల ఎంపిక చేయగా. 2250 మంది ప్రస్తుతం వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తున్నారని వెల్లడించారు. ఏపీ వ్యాప్తంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో పెట్టుబడుల యజ్ఞం జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు రూ. 9 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి పరిశ్రమల స్థాపన వైపు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన వివరించారు. రాష్ట్రం ప్రశాంతంగా ఉన్నప్పుడే ఏపీకి పెట్టుబడులు వస్తాయని, అటువంటి వాతావరణాన్ని పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి చెడగొడుతున్నారని ఆరోపించారు. మాచర్ల నియోజకవర్గంలో విద్యా ప్రమాణాలను పెంపొందించే దిశగా విద్యావేత్తల అడుగులు పడాలని కోరారు. ఎంఎస్ఎంఈ ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలకు నియోజకవర్గంలో బాటలు పడుతున్నాయన్నారు. సీడ్ ఏపీ, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా చదువుకున్న యువతకు ఉపాధి మార్గాలను చూపడంలో చేస్తున్న కృషి ప్రసంశనీయమన్నారు. అలానే యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించే దిశగా కృష్ణవేణి జూనియర్, ఎస్వీఆర్ కళాశాలల యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజి రావు, ఎస్వీఆర్ కళాశాల యాజమాన్యం వై. వెంకట్రామయ్య, జి. సుబ్బారావు, సిహెచ్ శ్రీనివాసరావు, జిల్లా ఉద్యోగ కల్పనా అధికారి యం. రవీంద్ర నాయక్, మాచర్ల స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఆర్. కిరణ్ నాయక్, రామంజనేయులు, అంజిరెడ్డి, వీరాంజనేయులు, జానీ బాషా, శ్రీకాంత్, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తహసిల్దార్ గా ఎం. సుదర్శనం...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): తుగ్గలి మండల డిప్యూటీ తహసిల్దార్ గా ఎం .సుదర్శన్ బాధ్యతలు స్వీకరించారు. తుగ్గలి డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న నాగరాజు ను కోడుమూరుకు బదిలీ చేయడం జరిగింది. దీంతో పత్తికొండ ఆర్డిఓ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న ఎం. సుదర్శన్ ను తుగ్గలికు బదిలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ,అందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

# విక్కీ మీడియా ఆధ్వర్యంలో అలరించిన చిన్నారుల ఫ్యాషన్ షో

**విజేతలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించిన జనసేన నాయకులు కందిరవిశంకర్**



ఒంగోలు, శుభోదయం న్యూస్:విక్కీ మీడియా ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో ప్రథమంగా కిడ్స్ ఫ్యాషన్ వీక్ సీజన్ వన్ నిర్వహించడం అభినందనీయమని జనసేన జిల్లా నాయకులు రవిశంకర్ గ్రూప్ చైర్మన్ కందిర శంకర్ అన్నారు. ఒంగోలు రవి ప్రియ మాల్ లో జరిగిన కిడ్స్ ఫ్యాషన్ షోకు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలైన చిన్నారులకు సర్టిఫికెట్స్ మెడల్స్ అందజేశారు. విక్కీ మీడియా ఆర్గనైజర్ నూక తోటి వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కిడ్స్ ఫ్యాషన్ షో కు పెద్ద ఎత్తున చిన్నారులు వారి తల్లిదండ్రులు హాజరు కావడం ఒంగోలు నగరంలో ఒక కొత్త ఇచ్చినట్లు అయిందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా చిన్న పిల్లలకు ఫ్యాషన్స్ షో నిర్వహించటం పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని తెలిపారు. ఎప్పుడూ చదువు ఒకటే కాకుండా ఇతర అంశాలలో కూడా చిన్నారులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విజేత అయిన చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విక్కీ మీడియా టీం నాని,విజయ్, రవి చంద్ర, ప్రవల్లిక, సిరి,వైష్ణవి, దివ్య, అనురాధ,ఆనంద్, లక్కీ తో పాటు జడ్జిలు సందీప్, గోపి, రహంతుల్లా పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 17 (శుభోదయం న్యూస్): రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని వైసిపి నాయకులపై కార్యకర్తలపై అనవసరమైన కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని ఇలాంటి రాక్షస పాలన దేశ చరిత్రలో ఇంతవరకు చూడలేదని వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు సోమవారం జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం పుస్తకాలను ఆమె ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆవిష్కరించారు ఈ సందర్భంగా నైరుతి రెడ్డి మాట్లాడుతూ జగన్ అంటే నమ్మకం జగన్ అంటే గుండె ధైర్యం అనే భరోసా రాష్ట్ర ప్రజలకు ఉందన్నారు చంద్రబాబు అంటే మోసం అనేది తేట తెల్లం అయిపోయిందని ఆమె ఎద్దేవా చేశారు కూటమి ప్రభుత్వం పాలనపక్కనపెట్టి వైసిపి నాయకులు కార్యకర్తలపై కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆరోపించారు రాష్ట్రంలో ఏడాది పాలన పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలను పే డి చెవి నా పెట్టిందన్నారు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఇక నాలుగు సంవత్సరాలు వారు ప్రజలు ఏమీ చేయరని ఆమె పేర్కొన్నారు చంద్రబాబు బూటకపు వాగ్దానాలతో అధికారంలో వచ్చారని సంవత్సర కాలంలోనే ప్రజలకు చుక్కలు చూపించారన్నారు ఎక్కడ పడితే అక్కడ అవినీతి అక్రమాలు దౌర్జన్యాలకు నిలయం గా రాష్ట్రం నిలబడిందన్నారు జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసమని ఈ పుస్తకం ద్వారా రాష్ట్ర ప్రజలు చంద్రబాబు మోసాన్ని తెలుసుకోవాలన్నారు.

# పెండేకల్ ఆర్ఎస్ లో సీఎం చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్, ఫోటోలకు పాలాభిషేకం...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండలం పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్ లో గ్రామంలో టిడిపి నాయకులు చాంద్ భాషా,రఫీ ఆధ్వర్యంలో తల్లికి వందనం నిధులు విడుదల కావడంతో మహిళలు, చిన్నారులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటోకు పత్తికొండ శాసనసభ్యులు శ్యామ్ కుమార్ ఫోటోలకు సోమవారం పాలాభిషేకం చేశారు.



అదేవిధంగా మహిళలు కేకు కట్ చేసి అభినందనలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తల్లికి వందనం పథకం అమలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎన్నికల ముందు ఏమి వాగ్దానాలు ఇచ్చారో వాటిని అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అదేవిధంగా రైతు భరోసా, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం తదితర అన్నిటిని చేయడం జరుగుతుందన్నారు. ఈ చిన్న రఫీ ,, కార్యక్రమంలో మహిళలు చిన్నారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్ అవార్డు అందుకున్న జీలుగుమిల్లి విద్యార్థులు

## విద్యార్థులకు10 రూపాయలు నగదు బహుమతి ఇచ్చిన ఎమ్మెల్యే



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్) : జీలుగుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి చెందిన కలపర్తి సాయి కుమార్ 600/568. మండల ఫస్ట్, షేక్ సమీర 600/515 మండల సెకండ్, విద్యార్థులు ఎపి ప్రభుత్వం అందిస్తున్న షైనింగ్ స్టార్స్ అవార్డులు అందుకున్న సందర్భంగా సోమవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయం బర్రింకలపాడు లో విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వారి ఉన్నత చదువులకు అన్ని విధాలుగా సహకరిస్తానని ఎమ్మెల్యే తమ సొంత నగదు 10 వేల రూపాయలు చెక్ ను ప్రైజ్ మని గా విద్యార్థులకు అందజేశారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి విద్య చాలా ముఖ్యమైనదని, విద్యతోనే సామాజిక గౌరవం, పేరు ప్రత్యేకతలు సంపాదించ వచ్చని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థి దశలో చదువుకుంటే భవిష్యత్ చాలా అందంగా ఉంటుందని, కష్టపడి చదవడం వలన ఉన్నత శిఖరాలను అవరోధించొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి రాము, ఉపాధ్యాయులు రాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిర్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కొవ్వాసి జగదీశ్వరి




జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్) : ఇటీవలె కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన శాప్ టస్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్రప్రదేశ్ఊ లో స్థానం దక్కించుకున్న పోలవరం మండలం సింగన్నపల్లి కి చెందిన కొవ్వాసి జగదీశ్వరి సోమవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకం గా కలిసి పుష్ప గుచ్చం అందజేసారు. కొవ్వాసి జగదీశ్వరి దంపతులు శాలువాతో ఎమ్మెల్యే ని సత్కరించారు. శాప్టస్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్రప్రదేశ్ఊలో డైరక్టర్ స్థానం పోలవరం నియోజకవర్గ వాసి కి దక్కడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం శాప్ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. క్రీడా కారులను ప్రోత్సహించడం లో తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ ఉన్నారు.

# అన్నదాత సుఖీభవ- ప్రధానమంత్రి కిసాన్ పథకం

పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శీనివాసరావు (శుభోదయం నూస్): అన్నదాత సుఖీభవ- ప్రధానమంత్రి కిసాన్ పథకం- సమయ పరిమితిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని మరియు డేటాను డేటాతో ఇంటిగ్రేషన్ చేయడం జరిగింది. కావున, ఎవరూ కూడా అన్నదాత సుఖీభవ- ప్రధానమంత్రి కిసాన్ పథకం- కొరకు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి వెలిముద్ర వేయవలసిన అవసరం లేదని పిడుగురాళ్ల మండల వ్యవసాయ అధికారి శ్రీమతి సంధ్యారాణి తెలియచేయడం జరిగింది.

# అర్హత ఉన్న రైతులు తప్పనిసరిగా ఈ కేవైసి చేయించుకోవాలి - ఏఓ గంగాధర్



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బాసటగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం పొందాలంటే రైతులు తప్పనిసరి రైతు సేవ కేంద్రాల్లో ఈ కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి గంగాధర్ తెలిపారు. సోమవారం దర్భ గూడెం రైతు భరోసా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి పొందాలంటే ఓటిపి ద్వారా నమోదు చేసే అవకాశం లేదని తప్పనిసరిగా రైతులు రైతు సేవ కేంద్రం వద్ద ఈ కేవైసీ వేయాలని ఏ ఓ గంగాధర్ అన్నారు. అర్హత ఉన్న రైతులు జాబితాలో మీ పొలం ఉన్న, రైతు సేవా కేంద్రంలో ఉందని తెలిపారు. ఈ కే వై సి వేలు ముద్ర వేసిన రైతులకు మాత్రమే అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందని తెలిపారు. కావున రైతులు వారికి సంబంధించిన రైతు సేవా కేంద్రాల వద్ద అర్హత ఉన్న రైతుల జాబితా పరిశీలించుకొని ఈ కే వై సి చేయించుకోవాలని రైతులకు ఏఓ సూచించారు.

# భూభారతి రెవెన్యూ సదస్సు ఎన్కతల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- భూభారతి భూ సమస్యలను సాధ్యమైనంత వరకు రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలి.**

**మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మోమిన్ పేట్ తహసిల్దార్ రవీందర్**

మోమిన్ పేట్ మండల పరిధిలోని సోమవారం ఎన్కతల గ్రామపంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి సందర్శించారు. అర్జీదారుల సమస్యలను స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా?అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.వివరాల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ నమోదురిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్ధమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలి ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవీందర్ గ్రామ సెక్రెటరీ నరసింహులు, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయ శ్రీశైలం, గ్రామపంచాయతీ కారబర్ కట్టేల నాగరాజు, ఎన్కతల మాజీ సర్పంచ్ మినేపల్లి అనంతయ్య ఏఎన్ఎం మంజుల ఆశా వర్కర్లు సుజాత, అండాలు వనిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ గా బాధ్యతలను స్వీకరించిన సి.హెచ్. ప్రియాంక

సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమీషనర్ గా సి.హెచ్. ప్రియాంకా నేడు భాధ్యతలు స్వీకరించారు. శాఖ స్పెషల్ కమీషనర్ గా ఉన్న డా. హరీష్ ను తెలంగాణ జెన్కో ఎం.డి గా బదిలీచేసి మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీ గాఉన్న సి.హెచ్. ప్రియాంక ను సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. నేడు ఉదయం సచివాలయంలో డా, హరీష్ నుండి ప్రభుత్వ సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ సెక్రటరీగా, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ తోపాటు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డి. గా భాధ్యతలను స్వీకరించారు. స్పెషల్ కమీషనర్ గా భధ్యతలు స్వీకరించిన ప్రియాంక కు సమాచార శాఖ, ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్, మీడియా అకాడమీ అధికారులు అభినందనలు తెలిపారు. అదేవిధంగా జెన్కో ఎం.డి గా వెళ్లిన డా. హరీష్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. స్పెషల్ కమీషనర్ గా భాధ్యతలు స్వీకరించిన అనంతరం సమాచార శాఖ కార్యక్రమాలు, పనితీరుపై అధికారులతో సమీక్షించారు.

# ఆపరేషన్ కగార్ ను రద్దుచేయాలి..

**వామ పక్షనేతల డిమాండ్. నేడు ఛలో హైదరాబాద్..ధర్నాను జయప్రదం చేయాలి.**

)ఆపరేషన్ కగార్ ను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షనేతలు జూన్ 17 చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సోమవారంమహబూబాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఛలో హైదరాబాద్ పోస్టర్లను వామపక్ష నేతలు బి.విజయ సారధి, సాదుల శ్రీనివాస్, మండల వెంకన్న, కొత్తపల్లి రవి,లు ఆవిష్కరించారు.ఆపరేషన్ కగార్ ను రద్దు చేయాలని కోరుతూ, జూలై 17 (మంగళ వారం) చలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాకు వేలాది గా తరలిరావాలంటూపిలుపు నిస్తూ ,సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి,రాష్ట్ర నాయకులు మండల వెంకన్న,కొత్తపల్లి రవి మాట్లాడుతూ, కేంద్రంలో మోడీ అమిత్షాల ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసీలను గిరిజనులు చంపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఆపరేషన్ వెంటనే ఆపివేయాలన్నారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమాయకులను చంపుతున్నారని వెంటనే ఆపరేషన్ కగారును ఆపివేయాల డిమాండ్ అన్నారు. ఆపరేషన్ ఆపివేయాలని కోరుతూ నేడు ఇందిరా పార్క్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహిస్తున్నట్టు ఈ ధర్నాకు వేలాది మంది వామపక్ష నేతలు కదలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో పెరుగు కుమార్ ఆకుల రాజు, రేషపల్లి నవీన్, గుణగంటి రాజన్న ,హేలావత్ లింగ్యా నాయక్ ,గుజ్జు దేవేందర్, నందగిరి .వెంకటేశ్వర్లు, మదర్ సూర్యం చింతకుంట్ల వెంకన్న, మేక వీరన్న వరిపల్లి వెంకన్న, భాస్కర్ రెడ్డి,సమ్మెట రాజమౌళి,గుజ్జు దేవేందర్ నందగిరి వెంకటేశ్వర్లు, సూర్యం ,చాలా పాపయ్య, చైతన్య,గౌని వెంకన్న, సమ్మెట రాజమౌళి, తొండ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలి ....పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ బస్ డిపో ముందు ధర్నా మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బాసు ,పట్ల మధు ప్రభుత్వం పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి బాసు, పట్ల మధు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బస్ డిపో ముందు రాష్ట్ర ప్రభుత్వం మరియు ఆర్టీసీ సంస్థ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు.. అనంతరం ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి బాసు, పట్ల మధు మాట్లాడుతూ.. రాష్ట్రంలో బస్ పాస్ ఛార్జీలు పెంచడం సరికాదుగతంలో 1150 ఉంటే ఇప్పుడు 1400 వందలకు పెంచింది రాష్ట్ర ప్రభుత్వం. జిల్లాలో మారు మూల ప్రాంతాలనుండి చదువుకోడానికి విద్యార్థులు మండలాలకు అలాగే జిల్లా కేంద్రానికి వస్తుంటారు అని తెలిపారు. ఇప్పటికే విద్యార్థులు బస్ పాస్ ఛార్జీలు కట్టలేక తల్లితండ్రుల పై ఒత్తిడి తెస్తునారుఅయిన ఈ ప్రభుత్వం బస్ పాస్ చార్జీలను 20% పెంచడం సరికాదు విమర్శించారు .అలాగే విద్యార్థుల పై ఒత్తిడి తీసుకురావడమే కాక విద్యార్థుల తల్లిదండ్రులు చెమట చెందించి పూట గడవక ఇబ్బంది పడుతూ విద్యార్థుల భవిష్యత్తు చదువు ఆ విద్య అందుకోవడానికి విద్యార్థులని విద్యార్థుల తల్లిదండ్రులు చెమటోడ్చి పనిచేస్తూ విద్యార్థులను చదువుల కోసం మండలాలకి జిల్లా కేంద్రంలోకి పంపడం జరుగుతుంది ఇట్లాంటి పరిస్థితులలో . రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం సరికాదు అన్నారు. ప్రభుత్వం వెంటనే బస్ పాస్ చార్జీలను తగ్గించాలని తొర్రూరు మండల కమిటీ డిమాండ్ చేస్తుంది లేని యడల పెద్ద ఎత్తున్న జిల్లాలో బస్లు నడవకుండా ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాంఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు భానోత్ సింహాద్రి ,మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు పవన్ జిల్లా నాయకులు వీరెందర్ వంశీ అరుణ్ మహేష్ వినోద్ తదితరులు పాల్గొన్నారు

# చెరువు కట్ట మరమ్మత్తు పనులను పరిశీలించిన ...ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్

మహబూబాబాద్ మండల కేంద్రంలో ఉన్న అయోధ్య గ్రామ చెరువు కట్ట మొన్న కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో చెరువుకు గండి పడి చెరువు కట్ట పూర్తిగా ధ్వంసం అయింది. దీంతో చుట్టుపక్కల ఉన్న పొలాలలోకి మట్టి చేరి తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అంతేకాకుండా వర్షాకాలం ఆరంభమై తొలకరి జల్లులు కురుస్తున్నయి కావున ఎమ్మెల్యే ప్రత్యేకంగా అయోధ్య గ్రామానికి చెందిన చెరువు కట్ట వద్దకు వెళ్లి దాని మరమ్మతు పనులు ఏ దశకు వచ్చాయి అని పరిశీలించారు అక్కడున్న అధికారులకు ఎమ్మెల్యే గారు వర్షాకాలం వరదల వల్ల మరల ఎలాంటి ఇబ్బందులు పడకూడదు చెరువు కట్ట పనులు త్వరగా పూర్తిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాలకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కొండాపూర్ డివిజన్ లో బీసీ మహిళల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం

-పాల్గొన్న..బేరి రామచందర్ యాదవ్, బండారి రమేష్ యాదవ్

బీసీ కులాల, బీసీ సంఘాల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంఘాల నిర్మాణంలో భాగంగా కొండాపూర్ డివిజన్ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలుగా బి.విజయలక్ష్మి కి త్వరలో నియామక పత్రం అందుకోనున్నారు. అన్ని డివిజన్ ల నుండి గ్రామం బస్తి, కాలనీలో గల్లీ గల్లీకి బీసీ సంఘాలు ఏర్పాటు చేసే క్రమంలో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్, ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ కొండాపూర్ డివిజన్ మహిళా సంక్షేమ సంఘం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసారు. కొండాపూర్ డివిజన్ మహిళా సంఘం అధ్యక్షురాలుగా బి.విజయ లక్ష్మిని నియమించాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది. పూర్తిస్థాయి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శేరిలింగంపల్లి తదుపరి సమావేశంలో మహిళాలు సమావేశానికి ఆహ్వానించి పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. మహిళలందరు ముందుకొచ్చి మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకోవడం శుభసూచకం అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యనాయకులు మాట్లాడుతూ..మహిళలు అందరు ఏకం కావాలి అని, ఏకమైతేనే సమస్యలు దూరం అవుతాయి. 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని, ఐక్య వేదిక ఆధ్వర్యంలో బీసీల ఐక్యమత్యంతో రాజ్యాధికారం సాధించుకుందాం అని అన్నారు. అనంతరం త్వరలో అధ్యక్షురాలుగా నియామకం అందుకోబోతున్న విజయలక్ష్మి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.సి.ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న, శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పటేల్ కృష్ణ, బిసి సంఘం ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు ముదిరాజ్, మహిళా సంఘం కోఆర్డినేటర్ లలిత రాణి, 111 డివిజన్ అధ్యక్షురాలు సంగమ్మ, మంగు బాయి, ఆసియా బేగం, డి.అంజలి, దివ్య, ఫంగవటర్, మౌనిక, పద్మ, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# గండిగూడెం గ్రామంలో కరాటే బ్లాక్ బెల్ట్ పోటీలు

-ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు

-అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట..శ్రీనివాస్ గౌడ్

పఠాన్ చేరు నియోజకవర్గంలోని గండిగూడెం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేశ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ షావలిన్ కుంగ్ ఫు అండ్ కరాటే లయన్ వారియర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సమక్షంలో మొదటి బ్లాక్ బెల్ట్ అవార్డుల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పఠాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్. ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కుంగ్ ఫు, కరాటేలో వివిధ స్వీయ రక్షణ ప్రదర్శనలు నిర్వహించి, తమ నైపుణ్యాన్ని చూపించారు. కాట శ్రీనివాస్ గౌడ్ విద్యార్థుల ప్రదర్శనను ఆసక్తిగా వీక్షించి, వారిని ప్రత్యేకంగా అభినందించారు. బ్లాక్ బెల్ట్ విజయం సాధించిన విద్యార్థులకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇలాంటి శిక్షణలు విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడతాయి. ప్రత్యేకంగా బాలికలకు స్వీయ రక్షణలో ఇది ఎంతో అవసరం, తమను తాము కాపాడుకోవడానికి మార్షల్ ఆర్ట్స్ శక్తిని, ధైర్యాన్ని అందిస్తుంది. ప్రతి విద్యార్థి ఇలా ప్రావీణ్యం సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని అన్నారు.అందరికి అభినందనలు తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమాలను ప్రతి గ్రామ స్థాయిలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, క్రీడాకారులు, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కుంగ్ - ఫు కరాటే పోటీలలో రానిస్తున్న గ్రామీణ విద్యార్థులు.

## గ్రామీణ స్థాయి నుండి నేషనల్ స్థాయి వరకు ఉత్తమ ప్రతిభ.

స్కూల్ లెవల్ టాటా రత్న కప్ లో న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థుల హావా.

గ్రామీణ స్థాయి నుండి ఏకంగా నేషనల్ స్థాయిలో పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ చాటుతున్నారు. షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు కసుకుర్తి రాహుల్,కసుకుర్తి చైతన్య,గౌండ్ల నిత్విక్ గౌడ్ లు..వివరాల్లోకి వెళితే షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కోచ, మాస్టర్స్ బాల్ రాజ్ శిష్యరికంలో రాటుదేలిన అహ్మద్ ఖాన్ ( బ్రూస్లీ )ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ ప్రతి ఈవెంట్ లో పాల్గొంటు డివిజన్ స్థాయి,జిల్లా స్థాయి నుండి ఏకంగా నేషనల్ స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొని అనేక పథకాలు పొందటమే కాకుండా షీల్డ్ లు సన్మానాలు పొందటం జరిగింది.ఇటీవలే నేషనల్ ఛాంపియన్ లో కూడా పాల్గొని బంగారు పథకాలు కూడా పొందారు.ఇందులో ముఖ్యంగా అన్నదమ్ములు రాహుల్,చైతన్య లు,వీరితో పాటు గౌండ్ల నిత్విక్ గౌడ్ లు ఇటీవల నిర్వహించిన తెలంగాణ ఛాంపియన్ స్కూల్ లెవల్ టాటా రత్న కప్ లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచడం తో పాటు నిర్వాహకులు,స్కూల్స్,టీచర్స్,పేరెంట్స్ తోటి పోటి దారుల హృదయాల్లో చోటు సంపాదించారు.ఉత్తమంగా తీర్చిదిద్దిన మాస్టర్ అహ్మద్ ఖాన్ ను ట్రైనర్ బాల్ రాజ్,పేరెంట్స్,ఉపాధ్యాయులు,విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు,విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ

## పొదిలి పర్యటనలో ఉసిగొల్పి రాళ్లు విసిరి గలాటా చేయించారు : వైఎస్ జగన్



తాడేపల్లి : సిఎం చంద్రబాబుపై ఎక్స్ వేదికగా వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు. పొగాకు పంటకు కనీస మద్దతు ధరలు లభించక రైతులు అన్యాయానికి గురవుతున్నారని.. వారిని పరామర్శించి భరోసా ఇవ్వడానికి నేను ప్రకాశం జిల్లాలోని పొదిలికి వెళ్తే.. ఆ కార్యక్రమాన్ని డైవర్ట్ చేయడానికి మీరు కుట్ర చేయడం భావ్యమా? అని ప్రశ్నించారు. రైతులను పరామర్శించే ఈ కార్యక్రమానికి సంఘీభావంగా దాదాపు 40 వేల మంది రైతులు, ప్రజలు తరలి వచ్చారు.. మేం వెళ్తున్న మార్గంలో మీరు 40 మంది టీడీపీ కార్యకర్తలను పెట్టి, వారిని ఉసిగొల్పి, రాళ్లు విసిరి గలాటా చేయించారు అని ఆరోపించారు. కానీ, ప్రజలు- రైతులు ఆ పన్నాగాన్ని అర్థం చేసుకుని అత్యంత సంయమనంతో వ్యవహరించారు అని జగన్ మోహన్ రెడ్డి చెప్పుకొచ్చారు. హింసను సృష్టించడానికి మీరు పంపిన ఆ 40 మంది చేసిన దుశ్చర్యలపైన, అక్కడున్న 40 వేల మంది ప్రజలు, రైతులు ప్రతిస్పందించి ఉంటే ఏం జరిగి ఉండేది చంద్రబాబు? అని మాజీ సీఎం జగన్ ప్రశ్నించారు. రైతుల సమస్యలపై గొంతెత్తితే దాన్ని డైవర్ట్ చేయడానికి మీరు ఇలా చేయించడం దుర్మార్గం కాదా? అని మండిపడ్డారు. పైగా ఉల్టా రాళ్లు మీ వాళ్లు విసిరితే, మీరు ఉసిగొల్పిన మీ కార్యకర్తలు గొడవలు చేసే ప్రయత్నం చేస్తే, అన్యాయంగా రైతులపై, ప్రజలపై కేసులు పెడతారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కేసీఆర్‌తో మాట్లాడానో.. లేదన్నది ఇప్పుడు అనవసరం




**హైదరాబాద్, :**ఎర్రవల్లి ఫాంహౌస్‌లో తన తండ్రి కేసీఆర్‌తో మాట్లాడానో.. లేదన్నది ఇప్పుడు అవసరం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. కవిత మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఇటీవల ఎర్రవల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్‌ను కలిసేందుకు కవిత వెళ్లింది. కవితను పలకరించకుండానే కేసీఆర్ బయటకు వెళ్లిపోయారంటూ వార్తలు వచ్చాయి. తాజాగా ఇదే అంశంపై కవిత నోరు విప్పారు. ఫాంహౌస్‌కు వెళ్లినప్పుడు మా నాన్నతో మాట్లాడానో లేదో అనేది ఇప్పుడు అనవసరమైన మేటర్ అంటూ కొట్టిపారేశారు. ఇక కేటీఆర్ విచారణకు వెళ్తున్నప్పుడు వెళ్లాలో.. వద్దో అనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. అయినా విచారణ సమయంలో ఎవరినీ రానీయకుండా దూరంగానే అడ్డుకుంటున్నారు కదా? అని వ్యాఖ్యానించారు. ఇక కేసీఆర్ నార్మల్ చెకప్ కోసమే ఆస్పత్రికి వెళ్లారన్నారు. బోన్‌కు ఇంజక్షన్ వేయించుకుంటున్నారని.. ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న ట్రీట్‌మెంట్ ఇప్పుడు జరుగుతోందని కవిత వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి.. మోడీని కలిసి 26 అంశాలై వినతిపత్రం ఇచ్చారని.. కానీ అందులో బీసీ బిల్లు లేదన్నారు. బీసీ బిల్లు అమలు కావాలనే చిత్తశుద్ధి రేవంత్‌రెడ్డికి లేదని ఆరోపించారు. బీసీ బిల్లు అమలు కోసం గట్టిగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈనెల 17న జాగృతి ఆధ్వర్యంలో మెదక్‌లో రౌండ్ టేబుల్ సమావేశం పెట్టినట్లు చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పార్టీ పరంగా ఇస్తామని కాంగ్రెస్ చెప్పడం కరెక్ట్ కాదన్నారు. రాష్ట్రంలో పాఠ్య పుస్తకాలను మార్చారని.. పుస్తకాలపై కొమురం భీమ్ బొమ్మను తీసివేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఉద్యోగి అని ఆయనే చెప్పారని ఆయనకు వాళ్ల ముఖ్య నేతలే అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదన్నారు. వేరే వాళ్ల గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదన్నారు.

## ఆ ఇద్దరి వ్యాఖ్యల వెనుక జగన్మోహన్ రెడ్డి ప్రమేయం ఉంది..




**అమరావతి,:** అమరావతి రాజధాని నిర్మాణం ఆగదని పురపాలక శాఖ మంత్రి నారాయణ తేల్చి చెప్పారు. రాజధాని నిర్మాణాన్ని జగన్ ఆపాలని ప్రయత్నిస్తున్నాడు.. ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉన్నా పథకాలను కొనసాగిస్తున్నాం. ఎన్డీయే ప్రభుత్వ పని తీరును ప్రజలే మెచ్చుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. జగన్ ఐదేళ్లలో చేసిన అభివృద్ధి రూ. 10 లక్షల కోట్ల అప్పులు వదిలి వెళ్ళడం.. ఏపీలో రూ. 85లక్షల టన్నుల చెత్తను వదిలేశారు.. ఏపీని స్వచ్ఛాంధ్రాగా మారుస్తున్నాం.. మచిలీపట్నంలో సీఎం ప్రకటన చేసిన విధంగా అక్టోబర్ 2వ తేదీకి 85 లక్షల టన్నుల చెత్తను ఎరువుగా మారుస్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నాం.. పెన్షన్లను పెంచాం.. నిన్న ఒక్కరోజే రూ.10 వేల కోట్ల రూపాయలు తల్లికి వందనం ద్వారా ఖాతాల్లో జమ చేశామని పొంగూరు నారాయణ వెల్లడించారు. అలాగే, ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నాం అని మంత్రి నారాయణ తెలిపారు. మహిళలకు ఆగష్టు 15వ తేదీ నుంచి ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తాం.. అన్న క్యాంటీన్ ద్వారా రోజుకు 2 లక్షల 20 వేల మందికి ప్రతిరోజు భోజనం అందిస్తున్నాం.. ఏసీ రూమ్స్ లో కూర్చుని మాట్లాడటం కాదు.. రాజధానిలో జరుగుతున్న పనులు వచ్చి చూడాలని సవాల్ చేశారు. ఇక, జర్నలిస్టులు కొమ్మినేని శ్రీనివాస్, క్రిష్ణంరాజుల వ్యాఖ్యల వెనుక జగన్మోహన్ రెడ్డి ప్రమేయం ఉంది అని ఆయన ఆరోపించారు. టిడ్కో బాధితులను ఆదుకుంటాం.. ఇప్పటి వరకు 50 లక్షల టన్నుల చెత్త తొలగించాం.. మరో మూడు నెలల్లో 3.50 లక్షల టన్నుల చెత్త తొలగిస్తామని హామీ ఇచ్చారు. తిరుపతిలో రోజుకు 2500 టన్నులు చెత్త ప్రాసెస్ చేయాలి.. కాంట్రాక్ట్ సంస్థ 900 టన్నులు మాత్రమే ప్రాసెస్ చేస్తోంది అన్నారు. మరిన్ని అదనపు యంత్రాలు పెట్టి.. చెత్తను ప్రాసెస్ చేయాలని ఆదేశించామని మంత్రి నారాయణ చెప్పుకొచ్చారు.

## "సిందూర్" తర్వాత తొలి విదేశీ పర్యటన..
## మూడు దేశాలకు వెళ్తున్న ప్రధాని మోడీ..



**న్యూఢిల్లీ,:** పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా ప్రధాని నరేంద్రమోడీ విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. వచ్చే వారం కెనడాలో జరగబోయే జీ-7 సదస్సుకు ప్రధాని హాజరు కానున్నారు. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం తెలిపింది. కెనడా ప్రధాని మార్క్ కార్నీ స్వయంగా మోడీకి ఫోన్ చేసి ఆహ్వానించారు. ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత కెనడా-భారత్ మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ పరిణామాల తర్వాత తొలిసారి ప్రధాని మోడీ కెనడా వెళ్తున్నారు. కెనడాతో పాటు ప్రధాని మోడీ సైప్రస్, క్రొయేషియా దేశాల్లో కూడా పర్యటిస్తారు. జూన్ 16-17 తేదీల్లో కెనడాలోని కననాస్కిస్‌లో జరిగే జీ-7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఈ శిఖరాగ్ర సమావేశంలో, ఇంధన భద్రత, సాంకేతికత మరియు ఆవిష్కరణలతో సహా కీలకమైన ప్రపంచ సమస్యలపై భారతదేశం యొక్క వైఖరిని ప్రధాన మంత్రి భారత వైఖరి తెలియచేస్తారని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. జూన్ 15 నుంచి 16 వరకు మోడీ సైప్రస్ పర్యటనలో ఉంటారు. ఆ తర్వాత 16-17 వరకు జీ-7 సమావేశంలో పాల్గొంటారు. దీని తర్వాత జూన్ 18న క్రొయేషియాలో పర్యటిస్తారు.

# రక్తదానం.. మానవతా ధర్మం



జూన్ 14, ఈ తేదీ వినగానే ఓ గొప్ప సేవా భావానికి, ఓ మానవత్వానికి నిదర్శనంగా నిలిచే రోజు గుర్తుకు వస్తుంది. అదే అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం. మనుషుల్లో నిజమైన మానవత్వాన్ని, కరుణను, నిస్వార్థతను ప్రతిబింబించే అద్భుతమైన సందర్భం ఇది. ఈ రోజు, మనకు తెలిసిన, తెలియని వేలాది మంది రక్తదాతల సేవలను స్మరించుకునే, గౌరవించుకునే రోజు మాత్రమే కాదు - మరెంతో మందిలో రక్తదానం చేయాలనే స్ఫూర్తిని కలిగించే రోజు కూడా. ఒక్కోసారి మనం చేసే చిన్న సహాయం ఎన్నో లక్షల కుటుంబాలను నిలబెడుతుంది. రక్తదానం అచ్చంగా, స్వచ్ఛంగా అలాంటి సహాయమే. రక్తాన్ని ఇవ్వడం కోసం మనం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. కానీ, మనం ఇచ్చే ప్రతి ఒక్క రక్తపు బొట్టు లక్షల జీవితాలకు ఊపిరిగా నిలుస్తుంది. మన రక్తంలో ఉన్న జీవశక్తి ఇంకొకరికి శ్వాసగా మారుతుంది. రక్తదానం మనిషి చేసే అన్ని దానాల కంటే చాలా గొప్పది. వాస్తవానికి ఇది దానం చేయడం కాదు ప్రాణం పోయడం. ప్రతి బ్లడ్ బ్యాంక్ దగ్గర, హాస్పిటల్ దగ్గర పరిస్థితులను గమనించగలిగితే ఈ వాస్తవికత మనకు అర్థమవుతుంది. ప్రతి రెండు నిమిషాలకో వ్యక్తికి భారతదేశంలో రక్తం అవసరం అవుతుందని కొన్ని గణాంకాలు చెబుతున్నాయి. గర్భిణీలు సురక్షితంగా బిడ్డకు జన్మనివ్వాలంటే, రోడ్డు ప్రమాద బాధితులు మరలా తమ జీవితాన్ని, కుటుంబ భవిష్యత్తును చూడాలంటే, క్యాన్సర్, ఇతర తీవ్రవ్యాధులతో పోరాడుతున్న వారిలో ఆశను బతికించాలంటే రక్తదానమే ప్రాణాధారం. ఇలాంటి సందర్భాల్లో రక్తదానం అక్షరాలా ఓ సంజీవినిగా మారుతుందని చెప్పడం ఏమాత్రం అతిశయోక్తి కాదు. అయితే, ఆందోళన పడవలసిన వాస్తవం ఏమిటంటే, మన దేశంలోని అనేక హాస్పిటళ్లు, బ్లడ్ బ్యాంకులూ అవసరమైనంత రక్తనిల్వలను కలిగి లేవు. ప్రతి రోజు వేలాది మందికి రక్తం అవసరమవుతున్నా, అందుబాటులోలేక బాధితులు ప్రాణాలను కోల్పోతున్నారు. ఈ కొరతను అధిగమించగల శక్తి మనందరిలో ఉంది. అందుకే ప్రజలందరిలో ముఖ్యంగా యువతలో, రక్తదానం పట్ల స్పష్టమైన అవగాహన కల్పించాలి. రక్తదానం చేయడాన్ని కేవలం ఓ సేవగానే కాకుండా ఒక బాధ్యతగా కూడా భావించాలి.రక్తదానం చేయడం వలన మనకు శారీరిక, మానసిక ఆరోగ్యాలతో పాటు ఆత్మసంతృప్తి కలుగుతుంది. ఇది మనల్ని ఎవరు గుర్తించకపోయినా కూడా కలిగే నిజమైన ఆత్మసంతృప్తి. అంతేకాదు, మన మీద మనకి గౌరవం పెరుగుతుంది. ప్రతి రక్తదానంతో శరీరంలోని అదనపు ఐరన్ మోతాదును తగ్గించుకోవచ్చు. ఇది గుండెపోటు వంటి సమస్యల అవకాశాలను తగ్గిస్తుంది. మరిన్ని పరిశోధనల ప్రకారం, రక్తదానం చేసే వారికి గుండె ఆరోగ్య పరిస్థితులు మెరుగుగా ఉంటాయని తేలింది. ఒక జీవితాన్ని కాపాడినప్పుడు కలిగే ఆనందం చాలా అమూల్యమైనది, వెలకట్టలేనిది. రక్తదానం చేయడం వలన మనలో మానవతా దృక్పథం పెరుగుతుంది. ఈ జీవితం మనకోసమే కాదు ఇతరుల కోసం కూడా అనే సామాజిక భావం మనలో చిగురిస్తుంది. ఈ భావన మనల్ని మరింత బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్ది మనకు గౌరవాన్ని తీసుకొస్తుంది. వయస్సు 18 నుండి 65 ఏళ్ళ మధ్యలో ఉండి, ఆరోగ్యంగా ఉండేవారు రక్తదాతలుగా మారవచ్చు. మధుమేహం, బిపి వంటివి ఉన్నవారైనా, వాటిని నియంత్రణలో ఉంచి డాక్టరు సలహా మేరకు రక్తం ఇవ్వవచ్చు. ప్రతి రక్తదాత ఒకరి జీవితాన్ని మార్చడమే కాదు, తమను తాము గొప్పగా చూసుకునే అవకాశం పొందుతారు! ఒక మనిషి మానవతా వాదిగా మారటానికి మొట్టమొదటి అడుగు రక్తదానం. సామాజిక బాధ్యత గల ప్రతి ఒక్కరూ రక్తదానాం చేసి తమలోని మానవత్వాన్ని చాటుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రతి ఒక్కరూ రక్తం ఎందుకు ఇవ్వాలని ఆలోచించడం మాని, ఎప్పుడు ఇవ్వాలని ఆలోచించాలి. మనిషి తన మేధస్సును అనుకరించగల కృత్రిమ మేధస్సును సృష్టించాడు గాని కృత్రిమ రక్తాన్ని సృష్టించలేకపోయాడు. మనం ఒక్కసారి రక్తం ఇవ్వడం ద్వారా ఒక వ్యక్తిని కాదు, ఆ వ్యక్తి మీద ఆధారపడి బతుకుతున్న ఓ కుటుంబాన్ని బతికించగలం. ఈ అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ రక్తాన్ని దానం చేయాలనే ఒక మంచి నిర్ణయాన్ని తీసుకొని తమ మానవత్వాన్ని చాటుకోవాలి. మనిషికి ఉన్నది ఒకే ఒక్క జీవితమైనా, దానికి ఇంకొకరికి జీవితం ఇవ్వగల శక్తి ఉంది.

# చట్టసభల కాలం తగ్గడం, దేశానికి నష్టదాయకం!



ఏకపక్ష పాలన కోసం కేంద్రపాలకులు అధ్యక్ష తరహా పాలనవైపు మొగ్గుచూపుతున్నాయి. ప్రజలు దాన్ని తోసిపుచ్చి పార్లమెం టరీ ప్రజాస్వామ్యాన్ని ఎంచుకుంటు న్నారు. చర్చలు, ప్రశ్నలు, జవాబులతో కార్య నిర్వహక వర్గాన్ని, చట్టసభలను జవాబుదారీ చేయాలనే ఇందులో సదుద్దేశం. ఇది ప్రజా ప్రతినిధుల ద్వారా నిర్మాణాత్మక అధికారం పౌరులందరి చేతుల్లో ఉంచబడే ఆయుధం. ఇటీవల జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రదాడులు అమాయకుల ప్రాణాలు తీసినప్పుడు ఆ దేశంపై యుద్ధ సన్నద్ధత కోసం కేంద్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. దానికి ప్రధాని గైర్హాజరు కావడం గమనార్హం. ఆ తర్వాత నాలుగు రోజుల్లో యుద్ధవాతావరణం, ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ విషయాన్ని సామ్రాజ్యవాద దేశ అధిపతి ట్రంప్ "ఎక్స్"లో ప్రకటించడంతో కేంద్రం దానికి అనుగుణంగా విరమించింది. అయితే ఉగ్రవాదం విషయంలో పాకిస్తాన్‌ను అంతర్జాతీయ సమాజంలో దోషిగా నిలబెట్టడానికి అఖిలపక్ష ఎంపీలతో ప్రతినిధి బృందాలను పంపడంలో ఉన్న శ్రద్ధ, పార్లమెంటును సమావేశపరిచి యుద్ధానంతర పరిణామాలను తెలియపరిచే బాధ్యత కేంద్రం చేయలేదు. 1962,1971 ఇండో-పాక్ యుద్ధ సమయాల్లో సభకు అప్పటి పరిస్థితులను ప్రభుత్వాధినేతలు వివరించారు.కానీ, నేడు దేశాన్ని ఏలుతున్నవారు ఆ బాధ్యతను పూర్తిగా విస్మరిస్తున్నారు. భారత పునర్నిర్మాణం, ప్రజాస్వామ్య రక్షణ, రాజ్యాంగబద్ధ పాలన కోసం చట్టసభలు పనిచేస్తున్నవి. కానీ వాటిని అమలు చేయడంలో పాలకుల నిర్లక్ష్యం ప్రజల్ని నిండా ముంచుతున్నది. పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీలు ప్రతి ఏటా విరివిగా భేటీ కావాల్సి ఉన్నప్పటికీ అది అంతంతమాత్రంగానే ఉన్నది. పాలకుల తప్పులను ఎండగడుతూ ప్రజాసేవలో నాణ్యత, చిత్తశుద్ధి పెంపునకు దేశ ఆత్మ గౌరవానికి, సార్వ భౌమాధికారానికి భంగం వాటిల్ల కుండా సూచనలు అందించాల్సి ఉన్నప్ప టికీ ఆ దిశగా అడుగులు వేయకపోవడం లోపంగా కనిపిస్తున్నది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజా సమస్యలపై ఎంపీలు, ఎమ్మెల్యేలు గళమెత్తుతూ వాటి పరిష్కా రానికి కృషి చేయడం వారి ప్రధాన కర్తవ్యంగా ఉన్నా దాన్ని పట్టించుకోకపో వడం శోచనీయం.చట్టసభలు మొక్కు బడిగా సమావేశమవుతుంటే? ప్రజా ప్రతి నిధులు తమ బాధ్యతలను ఎలా నిర్వహించగలరు? మన దేశంలో చట్టసభలు సమావేశమయ్యే రోజులు నానాటికీ తగ్గిపోతున్నాయి. అంతేకాదు, ఉద్దేశపూర్వకంగా అంతరాయం కల్పించడం సంఖ్యాబలంతో చర్చలు జరపకుండానే ఏకపక్షంగా బిల్లులు ఆమోదించుకోవడం మూలంగా మన దేశ చట్టసభల గౌరవ మర్యాదలు అడుగంటి పోతున్నాయి. మనదేశంలో మొదటి లోక్‌సభ వార్షిక సగటు పనిదినాలు 135 రోజులు అయితే, 17వ లోకసభ (2019-24)కు వచ్చేసరికి అవి 55కు పడిపోయాయి. చట్టసభల భేటీ సంఖ్య తగ్గి పోవడంపై స్పీకర్ల సదస్సు (ఏఐపీఓసీ) గతంలోనే ఆందోళన చెంది, ఇవి సాలీనా ఎన్ని రోజులు సమావేశమవ్వాలో నిర్దేశిస్తూ రాజ్యాంగ నిబంధనలను రూపొందించాలని 1993 "ఏఐపీఓసీ" తీర్మానించింది. ఆ మేరకు 70 మంది కంటే తక్కువ సభ్యులు ఉన్న అసెంబ్లీ ఏడాదికి కనీసం యాభైరోజులు కొలువుదీరాలని, మిగిలిన రాష్ట్రాల చట్టసభలు తొంభై రోజులు నడపాలని సంధాన సమీక్ష సంఘం (జస్టిస్ వెంకటాచలమయ్య) కమిషన్ సిఫారసు చేసింది. ఆ మేరకు రాజ్యసభ 100, లోక్‌సభ 120 రోజులపాటు భేటీ కావాలి. కానీ ఈ సూచనలేవి అమలు కాకపోవడంతో ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలుగుతోంది. దీంతో ప్రభుత్వాలపై చట్టసభల పర్యవేక్షణతో పాటు పాలనలో పారదర్శకత అడుగంటి పోతోంది. చట్టసభల భేటీ తగ్గిపోవడంతో పాటు, అనవసర వాగ్వివాదాలతో ప్రజా సమస్యలపై చర్చించాల్సిన కాలాన్ని వృథా చేయడం, నిశిత చర్చలు లేకుండానే మంద బలంతో కార్పొరేట్లకు ఉపయోగపడే చట్టాలు ఆమోదించుకోవడం మరో దౌర్భగ్యం. ప్రజాప్రయోజనాల్ని, శ్రేయస్సును గాలికొదిలేసి నాయకులు అధికారానికి సాగిలపడి వ్యక్తి పూజతో విలువైన సమయాన్ని, ప్రజాధనాన్ని వృథా చేస్తుంటే ప్రజలు ప్రశ్నించకర్లేదా? పని వేళల సగటు 20 రోజులే.. 500 బిల్లులకు ఆమోదం అంటూ (పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రిసెర్చ్ సంస్థ) అధ్యయనం ఈ విష యాన్ని తెలియజేసింది. మన దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన శాసనసభలు గత సంవత్సరం సగటున 20 రోజులు 100 గంటలు మాత్రమే పనిచేశాయి. ఆ కాలంలో 17 బిల్లులను ఆమోదించాయి. వీటిలో 51శాతం బిల్లులు ప్రవేశపెట్టిన ఒక్కరోజు వ్యవధిలోనే ఆమోదం పొందాయి. ఒడిశా శాసనసభ 42 రోజులు, కేరళ శాసనసభ 37 రోజులు, పశ్చిమబెంగాల్ శాసనసభ 36 రోజులు పనిచేసి కొంత మెరుగనిపించాయి. కర్నాటక శాసనసభ ఏడాదికి 60 రోజులు సమావేశం కావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నప్పటికీ, కేవలం 29 సీటింగ్స్ మాత్రమే జరిగాయి. దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ ఏడాదికి 90 సీటింగ్స్ జరపాలని అనుకుంటే, కేవలం 16 సమావేశాలతోనే సరిపెట్టింది. మధ్యప్రదేశ్ అసెంబ్లీ కూడా 16 రోజులే సమావేశమైంది. మణిపూర్‌లో 14, జమ్ము కాశ్మీర్ 5, నాగాలాండ్ 6, సిక్కింలో 8 రోజులపాటు శాసనసభ సమావేశాలు జరిగాయి. రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర శాసనసభలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి సమావేశం కావాల్సి ఉంటుంది. కానీ ఒకటి రెండు రోజులు స్వల్పకాలిక సిట్టింగ్లతో కలిపి 11 రాష్ట్రాల్లో ఈ నియమాన్ని పాటించాయి. 2017 నుంచి ఏడాదికి సగటున 30 రోజుల కంటే తక్కువగా సమావేశాలు జరిగాయి. ఆ సమయంలో 28 సీటింగ్స్ జరగ్గా, 2020లో కోవిడ్ కాలంలో ఆ సంఖ్య 16కు పడిపోయాయి. అప్పటినుంచి సగటున ఏడాదికి సుమారు 20 రోజుల పాటే సమావేశాలు జరిగాయి. 2018లో సగటున 26 సీటింగ్స్, 2019లో 24 సీటింగ్స్, 2021లో, 22లో 21 సీటింగ్స్ చొప్పున, 2023లో 22 సీటింగ్స్ జరగగా గత సంవత్సరం ఆ సంఖ్య 20 కి తగ్గిపోయింది. కొన్ని రాష్ట్రాలు శాసనసభ ద్వారా లేదా నిబంధనలు రూపొందించుకోవడం ద్వారా కనీసం వార్షిక సిట్టింగ్స్‌ను నిర్దేశించుకున్నప్పటికీ 2017 నుంచి 2024 మధ్య వాటిలో ఏ రాష్ట్రము లక్ష్యాన్ని చేరలేదని నివేదిక వేలెత్తి చూపింది. గత సంవత్సరం శాసనసభలు సగటున 100 గంటలు సమావేశం అయ్యాయి. కేరళ అత్యధికంగా 228 గంటల పాటు సమావేశం నిర్వహించగా, ఒడిస్సా 193 గంటలు, మహారాష్ట్ర, రాజస్థాన్ 187 చొప్పున, గోవా 172, ఛత్తీస్‌గఢ్ 155, తెలంగాణ 149, కర్నాటక 145 (గంటలు) తర్వాత స్థానాల్లో నిలిచాయి. బిల్లులకు సంబంధించి సగటున ప్రతి శాసనసభ 17 బిల్లులను ఆమోదించింది. గతేడాది మొత్తం మీద 500 బిల్లులు ఆమోదం పొందాయి. 49 బిల్లులతో కర్నాటక మొదటి స్థానంలో నిలువగా, తమిళనాడు 45, హిమాచల్ ప్రదేశ్ 32, మహారాష్ట్ర 32 తర్వాత స్థానాల్లో నిలిచాయి. ఢిల్లీ శాసనసభ కేవలం ఒకే బిల్లును ఆమోదించగా, రాజస్థాన్ అసెంబ్లీ రెండు బిల్లులకు ఆమోదం తెలిపింది. ఇలా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగబద్ధ పాలనలో ప్రజాప్రతినిధుల పాత్ర, చట్టసభల నిర్వహణ భేటీ తగ్గిపోతుంటే,. ప్రజా సమస్యలు ఎలా పరిష్కరించబడతాయి? కీలక సందర్భాల్లో సైతం ప్రజాభిప్రాయాలు వెల్లడి చేసుకునే అవకాశం లేకపోవడం బాధాకరం. వ్యక్తి ఆరాధన, పార్టీల సొంత ఎజెండా కోసం ప్రజా కాలాన్ని వృధా చేస్తూ నిశిత చర్చలు లేకుండానే చట్టసభలు ముందుకెళ్లడం భావ్యమా! ప్రజాసామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించడంతో ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల నమ్మకం తగ్గుతున్నది. దీన్ని నిలబెట్టేలా పాలకులు నిర్దిష్టమైన కాలాన్ని ప్రజల కోసం వెచ్చించాలి. చట్టసభల పనిగంటల్ని పెంచాలి.

# అమ్మో ఏఐతో జాబ్ ఇంటర్వ్యూ.. అన్నీ పట్టేస్తుంది!




ఆర్టిఫీషియల్ వినియోగం విస్తృతంగా పెరిగిపోయింది. ఇది లేదనకుండా ఏఐ అన్ని పనులూ చేసేస్తోంది. నోయిడాకు చెందిన అనుభవజ్ఞురాలైన ప్రొడక్ట్ మేనేజర్ రాధికా శర్మకు ఇటీవల ఒక ప్రత్యేకమైన ఉద్యోగ ఇంటర్వ్యూ అనుభవం ఎదురైంది. అక్కడ ఆమెను హ్యూమన్ ప్యానెల్‌కు బదులుగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత రోబోట్ ఇంటర్వ్యూయర్ అంచనా వేశారు. టెక్ లో దాదాపు దశాబ్ద అనుభవం ఉన్న శర్మ బిజినెస్ ఇన్ సైడర్ తో తన అనుభవాన్ని పంచుకున్నారు. వర్చువల్ స్క్రీనింగ్ సిస్టమ్ ఆమె నైపుణ్యాలను అంచనా వేయడమే కాకుండా ఆమె వస్త్రధారణపైనా ఫీడ్ బ్యాక్ అందించిందని వెల్లడించారు. ఈ అనుభవాన్ని "అద్భుతమైన అదేసమయంలో కలవరపరిచేది"గా ఆమె అభివర్ణించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటర్వ్యూ ప్రక్రియ నుండి లాభనష్టాలు, ఇతర కీలక అంశాలను చర్చించారు. చిన్నదైన కుమార్తె సంరక్షణ కోసం రాధికా శర్మ తన ప్రొడక్ట్ ఓనర్ బాధ్యతల నుంచి తప్పుకొన్నారు. ఇప్పుడు ప్రొడక్ట్ మేనేజ్ మెంట్ పొజిషన్ ను వెతుక్కుంటూ మళ్లీ జాబ్ మార్కెట్లోకి రీఎంట్రీ ఇస్తోంది. ఒక సాస్ కంపెనీ ఆమెను ఏఐ ఆధారిత స్క్రీనింగ్ ఇంటర్వ్యూకు ఆహ్వానించింది. ఇంటర్వ్యూ ప్రక్రియ ప్రారంభానికి ముందు నిశ్శబ్ద వాతావరణం ఉండేలా చూసుకోవాలని, కంప్యూటర్‌లోని ట్యాబ్ లను మార్చవద్దని, పర్యవేక్షణ కోసం స్క్రీన్ షేరింగ్ చేయాలని అవతల నుంచి సూచనలు వచ్చాయి. 'ఇంటర్వ్యూ ప్రారంభమైన వెంటనే, సుమారు 20 నిమిషాల టైమర్ ప్రారంభమైంది. అటు పక్క నుంచి మహిళా వాయిస్ తో కూడిన ఖాళీ స్క్రీన్ నన్ను పలకరించింది. ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ గురించి చాలా నిర్దిష్టమైన ప్రశ్నలు అడగడం ప్రారంభించింది" అని రాధికా శర్మ చెప్పారు. ఈ ఇంటర్వ్యూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా జరుగుతుందని కంపెనీ ముందుగానే స్పష్టంగా పేర్కొంది. ఇంటర్వ్యూ ముగిసిన వెంటనే శర్మ ఏఐ టూల్ నుంచి సవివరమైన పనితీరు మదింపును అందుకున్నారు. తాను నిమగ్నమయ్యే విధానం, ఐ కాంటాక్ట్, ముఖ కవళికలు, భంగిమలు, వస్త్రధారణ వంటి అన్ని కొలమానాలతో పాటు ఆమె సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏఐ అంచనా వేసింది. ఆమె సాంకేతిక నైపుణ్యాలు బాగా సాధించినప్పటికీ, ఆమె దుస్తులు ప్రొఫెషనల్‌గా ధరించలేదని, ఐ కాంటాక్ట్ సక్రమంగా లేదని పేర్కొంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యాలను తక్కువగా అంచనా వేశానని, అమ్మో ఏఐ అన్నింటినీ క్షుణ్ణంగా గమనిస్తుందని రాధికా శర్మ చెప్పుకొచ్చారు.

# ఆపరేషన్ కగార్ దాడిని ఖండిస్తూ జూన్ 20న బంద్‌కు మావోయిస్టుల పిలుపు




**న్యూఢిల్లీ,:** తెలుగు రాష్ట్రాల్లో ఈనెల 20న బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ఇటీవల జరిగిన ఆపరేషన్ కగార్ దాడిని ఖండిస్తూ ఈ బంద్‌ను ప్రకటించినట్లు మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఒక ప్రకటన విడుదలైంది. ప్రకటనలో ప్రకారం, జూన్ 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకూ జరిగిన ఆపరేషన్ కగార్ పేరుతో నేషనల్ పార్క్ పరిధిలో చేపట్టిన దాడుల్లో రాష్ట్ర స్థాయి కీలక నాయకులైన కామ్రేడ్ టీఎల్ఎన్ఎస్ చలం అలియాస్ ఆనంద్, కామ్రేడ్ మైలారపు అడెల్ అలియాస్ భాస్కర్ సహా 7 మంది మావోయిస్టులను పోలీసులు హత్య చేశారని మావోయిస్టులు ఆరోపించారు. కామ్రేడ్ గౌతం, భాస్కర్ వంటి 30 ఏళ్ల విప్లవ అనుభవం కలిగిన నాయకులు ఈ ఆపరేషన్‌లో అమరులయ్యారని పేర్కొన్నారు. గౌతం విజయవాడలోని ఆయుర్వేద మెడికల్ కళాశాలలో విద్యార్థిగా ఉండగా, ఆర్ఎస్‌యూ ద్వారా ఉద్యమంలో చేరారు. 1981లో పూర్తిస్థాయి కార్యకర్తగా మారి, పలు ప్రాంతాల్లో మావోయిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. భాస్కర్ అదిలాబాద్ డివిజన్‌లోని పలు గ్రామాల్లో పనిచేసి, రాష్ట్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ప్రభుత్వ బలగాలు ఈ దాడుల్లో విప్లవకారులను అణిచివేయాలనే లక్ష్యంతో ముందుకు సాగాయని మావోయిస్టులు విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు లబ్ధి కలిగించే విధంగా అడవుల్లోని ఆదివాసీలపై దాడులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. చర్చలకు తమ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉన్నప్పటికీ, గతంలో చర్చల నిమిత్తం వచ్చిన తమ ప్రతినిధి కామ్రేడ్ స్టధాకర్‌ను కూడా ప్రభుత్వం హత్యచేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం శాంతి చర్చల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని, వాస్తవిక లక్ష్యం విప్లవ ఉద్యమాన్ని అణచివేయడమేనని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వ అణచివేత చర్యలకు నిరసనగా జూన్ 20న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో బంద్ పాటించాలని ప్రజలకు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు.. ప్రభాకర్, ప్రణీత్‌లను ఒకేసారి విచారణ



**హైదరాబాద్, :** ఫోన్ ట్యాపింగ్ కేసులో దూకుడు పెంచింది సిట్. నాకేం తెలీదని ప్రభాకర్ రావు అంటుంటే ప్రభాకర్ రావు చెప్పిందే తాను చేశానని ప్రణీత్ రావు అంటున్నాడు !! దీంతో ఇద్దరినీ కలిపి వాచారించాలని భావిస్తున్నారు సిట్ అధికారులు. అలా ఐతే కానీ.. అసలు బండారం బయటపడేలా లేదు. ఫోన్ ట్యాపింగ్ నిందితులంతా ప్రభాకర్ రావు పేరు చెప్తుంటే ప్రభాకర్ రావు మాత్రం తెలీదు గుర్తులేదు.. మరిచిపోయా అంటూ సిట్‌ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడట ! ఫోన్ ట్యాపింగ్ కీలక నిందితుడు.. ప్రభాకర్ రావు అమెరికా నుంచి తిరిగిరావడంతో కేసు కొలక్కి వస్తుందని భావించారు. కానీ.. ప్రభాకర్ రావు కథ మొదటికి తెచ్చారు. ఇప్పటికే ఈ కేసులో ఉన్న నిందితులంతా ప్రభాకర్ రావు పేరు చెప్పారు. తన డైరెక్షన్‌లోనే ట్యాపింగ్‌కి పాల్పడ్డామని ఆధారాలు కూడా పోలీసులకు సమర్పించారు. కానీ.. ప్రభాకర్ రావు మాత్రం తనకేం తెలీదని.. శాఖాపరమైన ఆదేశాలు మాత్రమే ఇచ్చానని చెప్తున్నాడు. అదీకాకుండా ఉల్టా సిట్ అధికారులనే ప్రశ్నిస్తున్నాడు. నాపై ఉన్నతాధికారులను కూడా ఈ కేసులో ఎందుకు చేర్చలేదని సిట్ అధికారులనే ప్రశ్నిస్తున్నాడు. దీంతో సిట్ అధికారులు ఈసారి పక్కాగా ప్లాన్ చేశారు. రెండుసార్లు ప్రభాకర్ రావును విచారించిన సిట్ ఈసారి అనూహ్యంగా ప్రణీత్‌రావును మరోసారి విచారించింది. ప్రభాకర్ రావు ఎలాంటి ఆదేశాలు ఇచ్చాడు అనే వివరాలపై మరోసారి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. మరుసటి రోజే అంటే ఈరోజు ప్రభాకర్ రావును మరోసారి విచారణకు పిలిచారు సిట్ అధికారులు. ప్రణీత్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ప్రభాకర్ రావు ముందుంచి విచారణ స్టార్ట్ చేశారు. మధ్యాహ్నం తర్వాత ప్రణీత్ రావును కూడా సిట్ కార్యాలయానికి పిలిచి ఇద్దరినీ ఒకేసారి విచారించాలని భావిస్తున్నారు సిట్ అధికారులు. రెండోసారి విచారణకు ప్రభాకర్ రావును పిలిచిన సిట్ అధికారులు తన మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, మ్యాక్ బుక్ లను తీసుకురావాలని సూచించారు సిట్ అధికారులు. దీంతో తాను వాడిన రెండు మొబైల్ ఫోన్లను సిట్‌కు అందజేశారు ప్రభాకర్ రావు. ఆ మొబైల్స్ నుంచి ఏవైనా ఆధారాలు సేకరిస్తే.. వాటిని కూడా ముందుంచి ప్రభాకర్ రావును విచారించనుంది సిట్.

# ఇజ్రాయెల్ కౌంటర్ దాడులతో ఇరాన్ అణు కేంద్రాల గుండె బద్దలైందా..?



**న్యూఢిల్లీ,:** ఇజ్రాయెల్ చేపట్టిన "ఆపరేషన్ రైజింగ్ లయన్" పేరిట నిర్వహించిన వైమానిక దాడుల తర్వాత, ఇరాన్ అణుశక్తి కేంద్రాల్లో సంభవించిన నష్టాన్ని స్పష్టంగా చూపించే ఉపగ్రహ చిత్రాలను మాక్సార్ టెక్నాలజీస్ విడుదల చేసింది. ఈ చిత్రాలలో నాటాంజ్, ఫోర్డో ఇంకా ఇస్ఫహాన్ ప్రాంతాల్లోని కీలక అణు కేంద్రాలపై జరిగిన దాడుల ముందు, తర్వాత పరిస్థితుల తేడా స్పష్టంగా కనిపిస్తోంది. ఈ దాడులలో నాటాంజ్ అణు కేంద్రం పైభాగంలోని కీలక నిర్మాణాలు ధ్వంసమయ్యాయని, అంతర్జాతీయ అణు శక్తి సంస్థ పేర్కొంది. విద్యుత్ సరఫరా సదుపాయాలకు పెద్దెత్తున నష్టం వాటిల్లిందని ఇన్‌స్టిట్యూట్ ఫర్ సైన్స్ అండ్ ఇంటర్నేషనల్ సెక్యూరిటీ పేర్కొంది. విద్యుత్ లేమితో కేంద్రాల లోపల ఉన్న సెంట్రిఫ్యూజ్‌లు (యురేనియం శుద్ధికరణ యంత్రాలు) తీవ్రమైన నష్టాన్ని పొందవచ్చని పేర్కొంది. నాటాంజ్ అణు కేంద్రం తెహరాన్‌కు దక్షిణాన 220 కి.మీ. దూరంలో ఉన్న ఈ కేంద్రం ఇరాన్ అణుశక్తి కార్యక్రమంలో కీలకంగా వ్యవహరిస్తుంది. ఇందులో అనేక సెంట్రిఫ్యూజ్ క్యాస్కేడ్లు పని చేస్తుంటాయి. గతంలోనూ ఇది స్టక్స్‌నెట్ వైరస్, 2021లో బాంబు పేలుళ్ల వంటి దాడులకు గురైంది. అలాగే ఫోర్డో కేంద్రం తెహరాన్‌కు దక్షిణాన 100 కి.మీ. దూరంలో, క్వోమ్ నగరానికి సమీపంలో కొండల కింద నిర్మించబడిన ఈ కేంద్రం, గగనతల దాడులకు ఎదురుగానే రూపొందించబడింది. ఇక్కడ సైతం సెంట్రిఫ్యూజ్ క్యాస్కేడ్లు ఉన్నాయి. ఇరాన్ వర్గాల ప్రకారం ఫోర్డోకు జరిగిన నష్టం తక్కువగానే ఉందని ప్రకటించబడినా నిపుణుల దృష్టిలో దీనిపై ఖచ్చితమైన అంచనాలివ్వలేనని చెప్పారు. ఇరాన్ అణు బాంబులు తయారు చేస్తున్నదని, అవి తీవ్ర ఉగ్రవాద సంస్థలకు అందించబడే ప్రమాదముందని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతాన్యహు హెచ్చరించారు. ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన శాసన వ్యవస్థకు, అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలు లభించకూడదని ఆయన పేర్కొన్నారు. మా పోరాటం ఇరానీయుల పట్ల కాదు. మా పోరాటం గత 46 సంవత్సరాలుగా ప్రజలను అణచివేస్తున్న తత్వవాది పాలనతోనే అని నెతాన్యహు అన్నారు. మీ విముక్తి సమయం సమీపంలోనే ఉంది. అది వచ్చినప్పుడు, మన మధ్య స్నేహం మళ్లీ వికసిస్తుందని ఆయన అన్నారు.

# పఠనాసక్తిని పాదుగొలిపే డిజిటల్ లైబ్రరీ




భారత ప్రభుత్వం పాఠశాల విద్యా మరియు సాక్షరత విభాగం ఆధ్వర్యంలో ప్రారంభించిన రాష్ట్రీయ ఇ-పుస్తకాలయం (జాతీయ డిజిటల్ లైబ్రరీ) అనేది దేశంలోని విద్యార్థులు, పిల్లలు, యువతలో పఠనపు అలవాట్లను పెంపొందించేందుకు తీసుకువచ్చిన వినూత్న కార్యక్రమం. నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా (ఎన్‌బిటి ఇండియా) ద్వారా అభివృద్ధి చేయబడిన ఈ డిజిటల్ గ్రంథాలయం, భారతదేశంలోని ప్రతీ పౌరుడికి ఉచితంగా నాణ్యమైన, సమగ్రమైన విజ్ఞానాన్ని అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఎన్‌డిఎల్‌ఐ వేదికగా దశల వారీగా 10 కోట్లకు పైగా పుస్తకాలు, రచనలు, డిజిటల్ వనరులు అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన లక్ష్యం కేవలం సమాచారాన్ని అందుబాటులో ఉంచడమే కాకుండా, ప్రత్యేకించి పిల్లలు, విద్యార్థులు, యువతలో చదవడం పట్ల ఆసక్తిని పెంపొందించడం, వారి జ్ఞానాన్ని విస్తృతం చేయడం. ఈ డిజిటల్ లైబ్రరీ వివిధ రకాలైన కథలు, విజ్ఞాన వనరులు, సాహిత్యం మరియు అకాడెమిక్ కాని పుస్తకాలను జాతీయ స్థాయిలో సేకరించి, వాటిని డిజిటల్ రూపంలో అందిస్తుంది. ఇది ఆధునిక విద్యకు ఒక కొత్త మార్గాన్ని సుగమం చేస్తూ, జ్ఞాన సముపార్జనకు సరిహద్దులు లేవని నిరూపిస్తుంది. ఈ మహత్తర ప్రాజెక్ట్‌ను నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా (ఎన్‌బిటి), విద్యా మంత్రిత్వ శాఖ తన మార్గదర్శకత్వంలో అభివృద్ధి చే సింది. రాష్ట్రీయ ఇ-పుస్తకాలయం పిల్లలలో పఠనాభిరుచిని పెంపొందించడమే కాకుండా, భారతదేశం యొక్క గొప్ప సంస్కృతి, చరిత్ర, మరియు వైజ్ఞానిక ప్రగతి పట్ల లోతైన అవగాహన కల్పించడానికి నిరంతరం కృషి చేస్తుంది. 'మీ గ్రంథాలయం మీ జేబులో' అనే ఆకర్షణీయమైన భావనతో, ఇది భౌగోళిక, భాషా, ఆర్థిక అడ్డంకులను సమర్థవంతంగా తొలగిస్తుంది. తద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి సమానమైన విద్యా అవకాశాలను కల్పిస్తుంది. ఈ లైబ్రరీలో కథలు, కవితలు, జీవిత చరిత్రలు, శాస్త్రీయ గ్రంథాలు, కామిక్స్, నవలలు, మైథాలజీ, ఆరోగ్యం, యోగా, ఆయుర్వేదం, మనస్తత్వశాస్త్రం, రాజకీయాలు, కంప్యూటర్ టెక్నాలజీ వంటి 1,000కు పైగా విభిన్న విషయాలు అందుబాటులో ఉన్నాయి.ప్రత్యేకంగా, భారతీయ సంస్కృతి, చరిత్ర, వివిధ భాషలు (హిందీ, తెలుగు, బెంగాలీ, సంస్కృతం, మరాఠీ మొదలైనవి)పై అపారమైన పుస్తకాలు ఉన్నాయి. అంతేకాకుండా, మతపరమైన గ్రంథాలు (హిందూ, బౌద్ధ, జైన, ఇస్లాం, క్రైస్తవ) కూడా విరివిగా అందుబాటులో ఉన్నాయి. ఈ వనరులు పిల్లలలో నైపుణ్యాలు, సామాజిక విలువలు, సమయ పాలన, మానవత్వం వంటి ఉత్తమ గుణాలను పెంపొందిస్తాయి. ఈ విస్తృతమైన సేకరణ ప్రతి ఒక్కరికీ, వారి ఆసక్తులకు అనుగుణంగా విజ్ఞానాన్ని అందిస్తుంది. రాష్ట్రీయ ఇ-పుస్తకాలయం యొక్క సేవలు అత్యంత ఆధునిక సాంకేతికతతో అనుసంధానించబడి ఉన్నాయి. ఇది వెబ్‌సైట్, ఆండ్రాయిడ్ మరియు ఐఒఎస్ యాప్‌ల ద్వారా విస్తృతంగా అందుబాటులో ఉంది.ఎలక్ట్రానిక్ పరికరాలు (మొబైల్, ట్యాబ్లెట్, ల్యాప్‌టాప్) ఉన్న ఏ వినియోగదారునికైనా సులభంగా డౌన్‌లోడ్ చేసుకోవడానికి లేదా ఆన్‌లైన్‌లో చదవడానికి ఇది అనుకూలంగా ఉంటుంది. భవిష్యత్తులో, మరిన్ని అంతర్జాతీయ మరియు స్థానిక ప్రచురణ సంస్థలతో సహకారంతో నాణ్యమైన పుస్తకాలను జోడించడానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించబడ్డాయి. అయితే, ఈ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి పాఠశాలలు, కళాశాలలలో డిజిటల్ లైబ్రరీ ట్రైనింగ్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాల లభ్యతను పెంపొందించాల్సిన అవసరం ఉంది. ప్రతి విద్యా సంస్థలో గ్రంథపాలకులు (లైబ్రేరియన్లు) ఈ డిజిటల్ వనరులను ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం వహించాలి. ఇది డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించి, విద్యను మరింత సులభతరం చేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు మౌలిక వనరుల కొరతతో విద్యలో వెనుకబడతారు. రాష్ట్రీయ ఇ-పుస్తకాలయం వంటి డిజిటల్ వేదికలు వారికీ ఇంటి నుండే ఉచితంగా పుస్తకాలు చదివే అవకాశం కల్పిస్తాయి. మొబైల్, ట్యాబ్లెట్, కంప్యూటర్ వంటి సాధనాల ద్వారా విద్యార్థులు ఎన్నో కథలు, విజ్ఞాన వనరులు, పోటీలకు అనుగుణమైన పాఠ్యాంశాలు చదవొచ్చు. ఇది పఠన శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని పెంచి వారిలో విజ్ఞానాభివృద్ధికి దోహదం చేస్తుంది. జ్ఞాన ఆధారిత సమాజం లక్ష్యాలకు ఒక్క అడుగు కూడా వెనుకబడకుండా ముందుకు సాగుతుంది. ఈ డిజిటల్ విజ్ఞాన సాగరం ప్రతి ఒక్కరినీ విజ్ఞాన తీరాలకు చేర్చి, వారిని మరింత ప్రకాశవంతమైన భవిష్యత్తు వైపు నడిపిస్తుంది. పాత కథలను కనుగొనండి, క్లాసిక్‌ల నుండి కొత్త విడుదలల వరకు వేలాది శీర్షికలను అన్వేషించండి. ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన పుస్తకాలను ఎప్పుడైనా, ఏ పరికరంలోనైనా చదవడానికి ఈ డిజిటల్ వేదిక ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ లైబ్రరీ దేశవ్యాప్తంగా విజ్ఞాన విస్తరణకు కీలక పాత్ర పోషిస్తుంది.

# పవనశక్తిని ఒడిసిపట్టాలి



ప్రపంచ పవన శక్తి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏట 15 జూన్ రోజున ప్రపంచ పవన దినం లేదా వరల్డ్/గ్లోబల్ విండ్ డే నిర్వహిస్తూ యువత, పౌర సమాజానికి పర్యావరణ హితమైన పవన శక్తి ప్రాధాన్యాలను, దాని ప్రయోజనాలను వివరించుట జరుగుతుంది. సంప్రదాయేతర తరగని పునరుత్పత్తి చేయగల శక్తి వనరుల్లో సౌరశక్తి తర్వాత రెండవ ప్రధానమైనదిగా పవన శక్తికి గుర్తింపు ఉన్నది. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గిస్తూ, పర్యావరణహిత శక్తిని ఉత్పత్తి చేయడానికి దేశవ్యాప్తంగా సహజంగా వీస్తున్న పవనాల్లో దాగిన అపార శక్తిని విద్యుచ్ఛక్తిగా మార్చడానికి టర్బన్లను వినియోగిస్తారు. ఈ టర్బన్లు గవీస్తున్న గాలిలో దాగిన గతిశక్తిని యాంత్రిక శక్తిగా మార్చడం, తర్వాత విద్యుచ్ఛక్తిగా మార్చడం జరుగుతోంది. ఆన్షోర్, ఆఫ్షోర్ పవన శక్తులను ఒడిసిపట్టి, ఆరోగ్యకర పనరుత్పత్తి శక్తిని ఉత్పత్తినచేయడం నేటి కనీస అవసరంగా మారుతోంది. ప్రపంచ దేశాల్లో చైనా, యూఎస్, జర్మనీ, భారత్ లాంటి దేశాలు పవన శక్తి వినియోగంలో ముందున్నాయి. యూరోప్లో వినియోగిస్తున్న మొత్తం శక్తిలో 20 శాతం పవన శక్తి ఉండడం హర్షదాయకం. తీరప్రాంతాలు, గాలి వీచే మైదాన ప్రాంతాలు అధికంగా ఉన్న భారత్ నాలుగవ అతి పెద్ద పవన శక్తి ఉత్పత్తి చేస్తున్న భారతంలో గుజరాత్, తమిళ నాడు, కర్నాటక, రాజస్థాన్ రాష్ట్రాలు పవన శక్తి పరిశ్రమలో ముందు ఉన్నాయి. తెలంగాణలో దాదాపు 130 మెగావాట్లకు పైగా పవనశక్తి ఉత్పత్తి కావడం, రానున్న రోజుల్లో మరింత పెంచే ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. దేశ పవన శక్తిలో 40 శాతం వరకు తమిళ నాడు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నది. 2025 తొలి త్రైమాసికంలో 50,000 మెగావాట్ల పవనశక్తి ఉత్పత్తికి నిర్మాణాలు జరిగాయి. కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడానికి ప్రత్యామ్నాయంగా పునరుత్పత్తి పవన శక్తిని ఒడిసిపట్టడం మన తక్షణ కర్తవ్యం అని భావించాలి. ప్రపంచ పవన దినోత్సవ వేదికగా పవన శక్తి పట్ల అవగాహన, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక ప్రగతికి దోహదపడడం, పవనాల నుంచి చవకైన విద్యుచ్ఛక్తిని తయారు చేయడం, పవన శక్తి వినియోగం పట్ల ప్రభుత్వ పాలసీలు రచించడం/అమలు చేయడం జరుగుతుంది. నేడు ప్రపంచవ్యాప్తంగా పవనశక్తి రంగంలో 3.7 లక్షల ఉద్యోగులు పని చేస్తుండగా, 2030 నాటికి వీరి సంఖ్య 6 లక్షలకు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. పవనశ క్తి ఉత్పత్తిని క్రమంగా పెంచడానికి పలు దేశాలు కార్యాచరణను సిద్ధం చే యడం, అధిక ప్రాధాన్యం ఇవ్వడం కొనసాగుతున్నది. గృహాల్లో వెలుగు లు నింపడం, పరిశ్రమల్లో యంత్రా లు కదలడానికి పవనశక్తిని వినియోగిస్తున్నాం. కొండలు, పర్వతాలు, స ముద్రాలు, తీరప్రాంతాల్లో పవనశక్తిని ఒడిసిపట్ట వచ్చని గమనించాలి. పవనశక్తి ప్రాధాన్యాన్ని గుర్తించి, ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తూ, సుస్థిరాభివృద్ధికి ఊతం ఇవ్వాలి. నేడు ప్రపంచాన్ని కుదిపేస్తున్న వాతావరణ ప్రతికూల మార్పులను కట్టడి చేయడానికి తరగని శక్తి వనరులను ఆశ్రయించాల్సిందే. పవనశక్తి ఉత్పత్తికి అనుకూలంగా ఉన్న భారతం రానున్న రోజుల్లో పవనశక్తి ఉత్పత్తిని పెంచుతూ ప్రపంచ పవనశక్తి దేశంగా పేరు తెచ్చుకోవాలి, పర్యావరణాన్ని పరిరక్షిణచుకోవాలి. భవిష్యత్తు శక్తి భద్రతలో పవనశక్తి పాత్ర విశిష్టమైనదని తెలుసుకోవాలి. మెయింటెనెన్స్ ఖర్చులు అతి తక్కువగా ఉన్న పవనశక్తి రంగం రానున్న రోజుల్లో మన దేశంలో మరింత పుంజుకోవాలని కోరుకుందాం.

# పదండి ముందుకు పడండి త్రోసుకు!




నేడు మహాకవి శ్రీశ్రీ వర్ధంతి కాబట్టి ఆయన్ని మననం చేసుకుందాం. "పదండి ముందుకు/ పదండి త్రోసుకు!/ పోదాం పోదాం పైపైకి" అని మహాకవి చెప్పాడు. ఒక ప్రశ్న వస్తుందిక్కడ అలా ముందుముందుకు, త్రోసుకుంటూ ఎక్కడికి పోవాలి అని. అందుకే ఎక్కడికి పోవాలో ఆ పంక్తులకంటే ముందే చెప్పాడు "మరో ప్రపంచం/ మరో ప్రపంచం/ మరో ప్రపంచం పిలిచింది!" అని. అందుకే పడుతూ లేస్తూ, తోసుకుంటూ అందరిదైన ఆ మరో ప్రపంచం సాధించమన్నాడు. పైకి పోవడానికి అంటే పైలోకానికి పోవడానికి త్రోసుకుంటూ పొమ్మనలేదాయన. అలాగే యువత అంటే మహాకవికి ప్రాణం అందుకే "కొంతమంది యువకులు ముందు యుగం దూతలు" అన్నాడు. దాంతో పాటే "కొంతమంది కుర్రవాళ్లు పుట్టుకతో వృద్ధులు" అనీ అన్నాడు ఎందుకంటే వీళ్లు సమాజాన్ని ఏమాత్రం పట్టించుకోరు కాబట్టి. ఇదంతా ఎందుకు చెప్పుకుంటున్నామో ఇప్పటికే మీకు అర్థమై ఉంటుంది. ఈమధ్యే ఒక సినిమా దగ్గర, పద్దెనిమిది సంవత్సరాల తర్వాత కప్పు కొట్టుకొచ్చిన ఒక క్రికెట్ జట్టు సంబురాలు చేసుకుంటుంటే అక్కడ తొక్కిసలాట జరిగి కొందరి ప్రాణాలు పోవడం జరిగింది. మహాకవి చెప్పిన మరో ప్రపంచానికి ఎలా పోవాలో వీళ్లకి ఎవరు చెబుతారు? పిచ్చి ముదిరి, స్నేహితులతో కలిసి తమ క్రికెట్ హీరోలు, సినిమా హీరోలను చూడడానికి పోయి శవంగా ఇంటికొస్తే వాళ్ల తలిదండ్రుల పరిస్థితి ఏమిటి? ఆ హీరోలను చూడడం ముఖ్యమా లేక వాళ్లు ఆ స్థితికి ఎంత కష్టపడి వచ్చారో అలా రావడం మానేసి వాళ్లతో సెల్ఫీ తీసుకోవాలని, షేక్ హ్యాండ్ ఇవ్వాలని, ఆ కోలాహలంలో పాల్గొనాలని ఎందుకనుకుంటున్నారు? అంతకంటే ముఖ్యమైన తమ చదువులు, తమ ఇంట్లో పనులు చూసుకోవాలన్న కోర్కె ఉండొద్దా? అవన్నీ చేసుకునేవాళ్లు కూడా ఒకసారి చూసొద్దామని పోయి తిరిగి రాకుండా ఉండొచ్చు కూడా ఎందుకంటే అందరినీ నిందించలేము. చనిపోయిన మనుషుల్ని బతికించడానికి ఇదేమీ సినిమా కాదు, జీవితం. ఒక మనిషితో ఇంట్లో వాళ్లకు రకకాల బంధాలుంటాయి. తోపులాటలో చనిపోయిన వారికి ఏ పదిలక్షలో, ఇరవై లక్షలో పరిహారం కింద ఇస్తే సరిపోతుందా అంటే పోయిన మనిషిని వెనక్కు తీసుకురావడం జరుగుతుందా? మళ్లీ సినిమాలు విడుదలవుతాయి, హిట్ అవుతాయి, డబ్బులు రాబట్టుకుంటాయి. క్రికెట్ మ్యాచులూ అంతే మళ్లీ జరుగుతాయి, సిక్సర్లూ, ఫోర్లు బాదుతారు, వందల పరుగులు చేస్తారు వరదలా, వికెట్లు కూడా తీస్తారు. క్రికెట్లో అవుట్ అయినవారిని మళ్ళీ ఆడిస్తారా? లేదు కదా. అలాగే నిజ జీవితంలో ప్రాణం పోగొట్టుకున్నవాళ్లు తిరిగి బతకడం జరగదు గాక జరగదు. ఈ విషయం గుర్తు పెట్టుకోవాలి. ఈతకోసం పోయి ప్రాణాలు పోగొట్టుకునేవారిని, ప్రమాదాల్లో అసువులు బాసేవారినీ కూడా చూస్తున్నాం. ఇంగ్లీషువారిపై బెర్నార్డ్ షా ఎప్పుడూ బాణాలు సంధించేవాడు. ఆయన క్రికెట్ పై వేసిన చురక చాలామందికి తెలుసు. పనిలేనివారు కనిపెట్టిన ఆటగా దాన్ని జమకట్టాడు. పదకొండుమంది మూరు?లు ఆడుతూవుంటే పదకొండువేల మంది మూరు?లు చూస్తారంటాడు. ఆ ఆట ఇప్పుడు విస్తరించి దేశదేశాలు పాకి వెలిగిపోతోంది. అందులో డబ్బుపెట్టేవారు పెరిగిపోయి కౌంటీలనుండి ఇప్పుడు ఐపియల్ మ్యాచులొచ్చి క్రికెట్ సంతలో ఆటగాళ్లను కొంటున్నారు. షా చెప్పిన ఆడేవాళ్లూ, చూసేవారూ ఎంతింతై అన్నట్టు పెరిగిపోయి వాళ్లలోనే ఈ ఆటకు పెట్టుబడిపెట్టేవాళ్లూ, పందాలు కట్టేవాళ్లూ, ఊరకనే చూసేవాళ్లు, ప్రకటన కర్తలు, వ్యాపారాలూ అన్నీ కలగలసి పోయాయి. ఇప్పుడు ఏ.ఐ.ని ఈ పరిస్థితుల్లో షావారు ఏమనేవారని అడిగితే ఏమని సమాధానమొస్తుందో మరి? బెంగళూరులో జరిగిన తొక్కిసలాటలో జట్టును చూడడానికొచ్చినవారిలో పదకొండుమంది అమాయకులు చనిపోవడం యాదృచ్ఛికం. ఎవరి హీరోలు వారికుంటారు. ఉండడమే కాదు అభిమానుల మధ్య గొడవలూ ఉంటాయి. ఇది ఇప్పటిది కాదు సీనియర్ ఎంటీయార్ ఏయెన్నార్ కాలం నుండీ ఉంది. తరువాత వచ్చిన హీరోలు అందరికీ తెలుసు. సినిమా విడదలయ్యిందంటే ఇక సందడే సందడి. పద్ధతులు మారిండొచ్చు కాని పిచ్చి మారలేదు. హీరోల బాబీ కాలర్లు, అడవిరాముడు కాలర్లు, బెల్‌బాటాలు, స్టెప్ కటింగులు అప్పుడైతే ఇప్పుడు టాట్టూలు, విచిత్ర కటింగులు, చినిగిపోయిన ప్యాంట్లు, కూల్ డ్రింకుల రాజ్యం చూస్తాం. పురుగు మందులు కలిసిన శీతల పానీయాలు తాగమని హీరో ఒక వీరోచిత చర్య చేసేసినాక చెబుతాడు. కింద తెరమీద కనిపించీ కనిపించక ఇది ప్రత్యేకంగా శిక్షణ పొందినవారి ఆధ్వర్యంలో చేసేది అని ప్రకటన వస్తుంది. సిగరెట్టు, మద్యం ప్రకటనలాగే దీన్నీ ఎవ్వరు చూడరు. పాత హీరోలు ప్రకటనల్లో సంపాదించకున్నా వరదలు, ఉప్పెనలు వచ్చినప్పుడు ఉచిత షోలలో పాల్గొని నిధులు సేకరించి పెట్టేవాళ్లు. ఇప్పటివాళ్లు కూడా ఏవైనా సంఘటనలు జరిగినప్పుడు సమయానికి సహాయం అందిస్తూనే ఉంటారు. కాబట్టి హీరోలు తెరమీద చేసే కార్యాలు కాకుండా నిజజీవితంలో ఏవైనా మంచిపనులు చేస్తే వాటిని అనుకరించాలి యువత. అంతా యువతనే అంటారు, కొంచెం ముందుకు పోయి వాళ్ల తలిదండ్రులనంటారు తప్ప వారిని ఎక్కువగా ప్రభావితం చేస్తున్న విషయాలమీద సమాజం, ప్రభుత్వాలు, ఎన్నో వ్యవస్థలు ఉన్నాయి కదా మరి వారిని అనరెందుకని ఏ కొద్దిమందో అడగొచ్చు. ఇది నిజం. ఎవరికి వారు ఎప్పటికప్పుడు తప్పించుకొని వాళ్ల ఎన్నికల్లో వాళ్ళు మునిగిపోయి ఉంటే వీళ్లని ఎందుకు పట్టించుకుంటారు పట్టించుకోకపోగా వీళ్లను అవసరానికి వాడుకుంటారని ఇంకో పెద్దాయన ఉసూరుమనొచ్చు. నావరకు నాకు ఇంటరులో చేరినప్పుడు మా నాన్న సైకిలు కొనిచ్చాడని, అదే వయస్సున్న తమ పిల్లలకు పెద్ద పెద్ద బైకులు కొనిస్తున్నారని ఇంక పిల్లలు ఎలా బాగుపడతారండి అని ఓ మధ్య తరగతి మానవుడనొచ్చు. మారే కాలంప్రకారం మనమూ మారాలండి ఇది స్పీడు యుగం అని సాఫ్టువేరు పిల్లలున్న తండ్రి కారు డోరేసుకుంటూ అనొచ్చు. అందుకే వేటిలో ముందుగా ఉండాలో, ఏ విషయాల కోసం పడుతూ లేస్తూ పోవాలో యువతకు సరైన మార్గదర్శకం కావాలి. మహాకవికి జోహార్లర్పిస్తూ ఆయన పాత్రను ఎవరైనా తీసుకొని మనకు మరో ప్రపంచం తెస్తారని ఆశిస్తూ.